


కందుకూరులో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం అనంతరం అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 17 ఆగస్టు 2024
పేజీలు 8

# ఇది పేదల ప్రభుత్వం



- పేదవాని ఆకలి తీర్చేలా ఎన్టీఆర్ స్ఫూర్తితో 'అన్న క్యాంటీన్లు'
- రూ.25 లక్షలతో ఒంగోలులో నాలుగు క్యాంటీన్లు ఆధునీకరణ
- కర్నూల్ రోడ్డులో అన్న క్యాంటీన్‌ను పున:ప్రారంభించిన మంత్రి స్వామి
- స్వయంగా వడ్డించడంతో పాటు ప్రజలతో కలిసి భోజనం చేసిన మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, కలెక్టర్ అన్సారియా, కూటమి నేతలు
- పేదవాని ఆకలి తీర్చే యజ్ఞానికి దాతలు విరాళాలు అందించాలని పిలుపు
- ఒంగోలు, చీమకుర్తిలో అన్న క్యాంటీన్‌ను పునఃప్రారంభం

ఒంగోలు, చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆకలితో ఉన్న పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా 'అన్న క్యాంటీన్ల'ను తమ ప్రభుత్వం పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. సుమారు రూ 25 లక్షలతో ఆధునీకరించిన ఒంగోలులోని నాలుగు అన్న క్యాంటీన్లను శుక్రవారం అధికారికంగా ప్రభుత్వం పునఃప్రారంభిస్తున్న క్రమంలో కర్నూలు రోడ్డులోని పవర్‌ఆఫీస్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఎస్.ఎన్.పాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్, ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆయన ప్రారంభించారు. స్వయంగా వడ్డించడంతో పాటు ప్రజలతో కలసి



భుజించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు ఆకలితో బాధపడకూడదన్న సంకల్పంతోనే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో రేషన్ బియ్యం పథకాన్ని ప్రవేశ



పెట్టారన్నారు. ఆయన స్ఫూర్తితోనే అనంతరం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కొనసాగించలేదని, ప్రస్తుతం తమ కూటమి ప్రభుత్వం ఈ భవనాలను ఆధునీకరించి పునఃప్రారంభించిందన్నారు. రూ 5లకే ఉదయం అల్పాహారం, రూ.5లకే మధ్యాహ్న భోజనం, రూ.5లకే రాత్రి భోజనం మంచి నాణ్యతతో అందిస్తున్నామన్నారు. గతంలో పనిచేస్తున్న క్యాంటీన్లను ఈ నెలాఖరులోపు పునఃప్రారంభిస్తామన్నారు. గతంలో మంజూరై నిర్మాణ దశలో ఆగిపోయిన కాంటీన్లను ఈ సంవత్సరంలోనే పూర్తిచేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీటిని సెల్ఫ్ ఫైనాన్సింగ్ నిర్వహించేలా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలంలోనూ అన్న క్యాంటీన్లను పెట్టే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు శాసనసభ్యులు మాట్లాడుతూ నగరంలోని పేదలతో పాటు వివిధ పనుల నిమిత్తం పరిసర గ్రామాల నుంచి ఒంగోలుకు వచ్చే కూలీలకు ఉపయోగకరంగా ఉండేలా వీటిని నిర్వహిస్తున్నామన్నారు. పేదల ఆకలి తీర్చే మిగతా 3లో

## పేదల కడుపు నింపేలా 'అన్న' క్యాంటీన్లు

### అన్నా క్యాంటీన్ల నిర్వహణకు దాతలు సహకరించాలి

### ప్రారంభోత్సవంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్





రేపల్లే, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించడం శుభ పరిణామమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మున్సిపల్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను శుక్రవారం మంత్రి పునః ప్రారంభం చేశారు. క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అనగాని ప్రజలకు భోజనాలు స్వయంగా వడ్డించారు. ప్రజలతో మమేకమై క్యాంటిన్లో భోజనం చేశారు. ఈ మేరకు భోజనానికి వచ్చిన ప్రతి ఒక్కరికి తన సొంత ఖర్చులతో ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లను పున ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు. గత ప్రభుత్వం పేదల పొట్ట కొట్టే విధంగా అన్న క్యాంటీన్లను అణచి వేసిందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కక్ష పూరితంగా వ్యవహరించి పేదల కడుపు కొట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మిగతా 3లో





## నిరంతరం 'అన్న' క్యాంటీన్లు కొనసాగిస్తాం

### రూ.5లకే నాణ్యమైన భోజనం అందించేలా ఏర్పాట్లు

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్ : పేదవారికి అన్నం పెట్టి, వారి ఆకలి తీర్చే మహత్తర.. అద్భుతమైన కార్యక్రమమే అన్న క్యాంటీన్ల పునః ప్రారంభమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి పట్టణంలోని



ఎన్.ఎస్.పి కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. స్వయంగా టిఫిన్లు వడ్డించి అందరితో కలిసి అల్పాహారం చేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరుపేదలకి రూ.15లకే మూడు పూటలా కడుపు నిండా నాణ్యమైన భోజనం పెట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను 2019 వరకు రాష్ట్రంలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసి నిరుపేదల కడుపుకొట్టిందని మండిపడ్డారు. కేవలం రూ.5లకే ప్రతి పేదవాడు చక్కగా నాణ్యమైన ఆహారాన్ని మిగతా 3లో

## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశ పెట్టాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ముర్ముకు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలకత్తా లో ట్రైనీ డాక్టర్ పై అ త్యాచారం కేసులో నిందితులను అరెస్టు చేయకుండా సిఎం మమతా బెనర్జీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలపై అనేక దాడులు, హత్యలు జరిగినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోకి రావడానికి ప్రెసిడెంట్ రూల్ ఒక్కటే పరిష్కారమని శ్రీనివాసరావు తెలిపారు.మమతా బెనర్జీకి కనీసం మానవత్వం లేదని శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంబంధిత అధికారుల ను వెంటనే డిస్మిస్ చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు కోరారు.

## గౌతు లచ్చన్న కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా చీలు రోడ్డు లో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, గౌడ సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు, తెలుగుదేశం, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడు పల్లాను కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీరాల



బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాపట్ల మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి వారి వెంట బాపట్ల నియోజకవర్గం నాయకులు అల్లం గోపికృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, భోగిరెడ్డి రమేష్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో వివిధ అంశాలు గురించి చర్చించినట్లు తెలియజేశారు.

## ఉత్తమ విద్యుత్ ఎల్ఐగా కరుణాకర్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సి.ఎస్.పురం విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.డి.కరుణాకర్ జిల్లాస్థాయి ఉత్తమ ఎల్ఐ అవార్డు అందుకున్నారు. గురువారం ఒంగోలు విద్యుత్తు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లావిద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్(ఆపరేషన్స్) కెజిబి సత్యనారాయణ చేతులమీదుగా కరుణాకర్ మెమోంటో ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న కరుణాకర్‌ను ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు





చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల వారికి ఒక గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని సీఐ కేసన రవి కిరణ్ అన్నారు. గురువారం సర్దార్ గౌతు లచ్చన్న 115 వ జయంతి వేడుకలు మండలంలోని గూడవల్లి గ్రామంలో గౌడ సంఘం వారు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఉద్యమంలో మహాత్మా గాంధీతోపాటు పోరాటం చేసిన వ్యక్తి గౌతు లచ్చన్న అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ వీరంకి, సాంబ శివ రావు, పాగోలు కోటేశ్వరరావు, రాయన కృష్ణారావు, వీరంకి బుల్లియ్య, దాసరి వెంకటాచలం, సత్యనారాయణ, రాంబాబు, చంద్రశేఖర రావు, నాగ ముని, నాగ రాజు, శీను, తిరుపతి రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

**భట్టిప్రోలులో గౌతు లచ్చన్న జయంతి వేడుక**

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న 115 వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన భట్టిప్రోలు లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.మండలం గౌడ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నందు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల గౌడ సంఘం అధ్యక్షులు అనగాని ఏడుకొండలు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న గౌడ జాతికి మరి యు బడుగు బలహీన వర్గాల జాతుల అభ్యున్నతికి చేసిన కృషిని వివరించడంతో పాటు ఆయన ఆశయాలను మనమందరమూ ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ ఆరేపల్లి సుబ్బారావు,ఎర్రగళ్ల సాంబయ్య, ఈడిగా కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, బొర్రా గాంధీ,వాకా శ్రీనివాసరావు,మోర్ల సత్యనారాయణ, వాకా శేషు బాబు,వాకా వెంకట నారాయణ, ఆళ్ళమూడి వెంకటేశ్వరరావు, గుర్రం నాగబాబు మరియు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్తవ్యంతో పని చేస్తే సమాజంలో గుర్తింపు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో కర్తవ్యంతో పని చేస్తే గుర్తింపు తనంతట తానే ఆ వ్యక్తిని వివరిస్తుందని భట్టిప్రోలు మండల పరిషత్ అధ్యక్షురాలు, పి.హెచ్.సి చైర్మన్ దావూరి వెంకట లలిత కుమారి అన్నారు.78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన బాపట్లలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న వెల్లటూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న బడుగు శివాజీని శుక్రవారం వైద్యశాలలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ శివాజీని ప్రశంసా పత్రంతో సత్కరించారన్నారు.ఈ సందర్భంగా శివాజీని దుస్సాలు వాలతో సత్కరించి బొకేలు అందించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు చావలి లక్ష్మి,జె శివకుమారి,సూపర్వైజర్ వై శ్రీనివాసరావు,ఏఎన్ఎంలు స్టాఫ్ నర్సులు హెల్త్ అసిస్టెంట్లు,వైసిపి నాయకులు డి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న అంకయ్య



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దోసకాయలపాడు రైతు భరోసా కేం ద్రం లో పశువర్ధక శాఖలో సహాయకు డిగా పని చేస్తున్న పి.అంకయ్య ప్రశంస పత్రా న్ని అందుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఒంగోలులో నిర్వహించిన 78వ స్వాతం త్ర దినోత్సవ వేడుకలలో మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామి చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకు న్నారు. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించినందుకు పి.అంకయ్యకు ఈ ప్రశంసా పత్రం లభించిందని గంగవరం పశు వైద్యాధికారి రాంబాబు తెలిపారు. దోసకాయలపాడు గ్రామ ప్రజలు, మం డల ప్రజలు నాయకులు పి.అంక య్య ను అభినందించారు.

# తహశీల్దార్ మంజునాధరెడ్డిని కలిసిన టీడీపీ నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నూతనంగా మండల తహశీల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన దుంపా మంజునాధరెడ్డిని మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో టీడీపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మంజునాధరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని అదే విధంగా గతంలో రెవెన్యూ సిబ్బంది చేసిన పొరపాట్లను ప్రభుత్వ భూఆక్రమణలు పరిశీలించి సరిదిద్దాలని ముఖ్యంగా తహశీల్దార్ కార్యాలయంలో దళారీ వ్యవస్థ లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. తహశీల్దార్‌ను కలిసినవారిలో బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, తోట శ్రీరాములు, రుసుం షాన్, కె.ప్రసాద్, వెంకట కొండయ్య, వెంకటాద్రి, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం ప్రబలుతున్న జ్వరాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో బొద్దుకూరపాడు బస్టాండ్ నుంచి పుల్లారావు హొటల్‌కి వెళ్ళే దారిలో సిసి రోడ్డు ఇరువైపులా ఉన్న సైడ్ కాలంలో చెత్తాచెదా రంతో పేరుకుపోయి రోడ్డుపైకి మురుగు నీరు వస్తూ దుర్వాసన వెదజల్లుతుంది. గ్రామంలో డెంగీ జ్వరాలు, టైఫాయిడ్ తీవ్రంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారిలో సైడ్ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్న పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండల అధికారులు జిల్లా అధికారులు దృష్టి పెట్టి గంగవరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రజలు జ్వరాల బారిన పడకుండా అధికారులు చర్యలు తీసుకోవలన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే కూటమి ప్రభుత్వం

- అన్నా క్యాంటీన్ పున ప్రారంభం అభినందనీయం
- పేదల ఆకలిని పట్టించుకోని జగన్ రెడ్డి
- జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్



రేపల్లె, మేజర్‌న్యూస్: కాయకష్టం చేసుకుని జీవించే బడుగులకు పట్టెడు అన్నం పెట్టి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మున్సిపల్ పార్క్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ పున ప్రారంభోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 -19 లో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సంయుక్త ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. పేదలకు కడుపు నింపేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను 2019లో అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నా క్యాంటీన్లను అణచివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా అన్న క్యాంటీన్లను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పున ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. అన్నా క్యాంటీన్ లో లభించే నాణ్యమైన భోజనం కోసం ఎంతో మంది పేదలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధమని ఎన్నికల సమయంలో వ్యాఖ్యానించిన జగన్ పేదల కడుపు కొట్టే విధంగా అన్నా క్యాంటీన్లు మూసి వేయించడం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అయితే వైయస్సార్ క్యాంటీన్ అని, జగనన్న క్యాంటీన్ అని పేరు మార్చి పెట్టుకుని పేదల కడుపు నింపేవాడని ధ్వజమెత్తారు. అన్నా క్యాంటీన్ల పట్ల కక్షపూరితంగా వ్యవహరించి పేదల కడుపు కొట్టారని విమర్శించారు. ఈ ఐదు సంవత్సరాలు, రాబోవు భవిష్యత్తులో కూడా అన్నా క్యాంటీన్లు నిర్విరామంగా కొనసాగే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పేదల కడుపు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేస్తున్న కృషిని అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.









# ఇది పేదల ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి** లక్ష్యంతో ఏర్పాటు చేసిన వీటి నిర్వహణకు విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చీమకుర్తిలో...**

పేదల ఆకలి తీర్చడం ఎంతో మంచి కార్యక్రమమని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం చీమకుర్తిలోని అన్నక్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్వయంగా వడ్డించి వారితో కలిసి భుజించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేయడం సంక్షేమ కార్యక్రమాలలో ఎంతో అద్భుతమైనదని అన్నారు. నాణ్యమైన ఆహారాన్ని కేవలం ఐదు రూపాయలకి ఇచ్చి ఒకపూట ఆకలి తీర్చడం సంతోషకరమైన విషయమన్నారు. దినసరి కూలీలు ఎక్కువగా ఉంటున్న చీమకుర్తిలో ఈ క్యాంటీన్ పునఃప్రారంభించడం వలన వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ



మంచి కార్యక్రమానికి విరాళాలు ఇచ్చి ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. పుట్టిన రోజు, ఇతర వేడుకల సందర్భంలో అన్నక్యాంటీన్లకు విరాళాలు ఇవ్వడం ద్వారా పది మంది పేదలకు ఆకలి తీర్చిన వారవుతారని ఎం.ఎల్.ఏ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు, డిప్యూటీ తహశీల్దార్ సాయి, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేలా 'అన్న' క్యాంటీన్లు






**మొదటి పేజీ తరువాయి** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అధికారం చేపట్టిన వెంటనే ఐదు అద్భుత పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకాలు చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు మారిన అన్నా క్యాంటీన్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వతహాగా పేదలకు భోజనం అందించే విధంగా అన్న క్యాంటీన్లను తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. దాతలు సహకారంతో అన్నా క్యాంటీన్లను మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

పేదవారికి సాయం చేయాలనే సంకల్పం ఉన్నవారు పుట్టినరోజు, పెళ్లిరోజు లాంటి శుభకార్యాలు, వేడుకలు చేసుకునేవారు పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. పేదలు ఎవరు ఆకలితో ఉండకూడదని ఆశయంతో కూటమి ప్రభుత్వం అన్నాక్యాంటీన్లను పున ప్రారంభించిందని తెలిపారు. ఈ సందర్భంగా టీడిపి నాయకులు సురేష్ రూ.25 వేల ఆర్థిక సాయం అన్న క్యాంటీన్ కు అందజేశారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వివరించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఆర్డీఓ హేలా షారోన్, తహసీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్ట మంగ, టిడిపి నాయకులు పంతాని మురళీధరరావు, కౌన్సిలర్లు తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమజ్జానకీరామ శర్మ శత జయంతిలో మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: బ్రహ్మశ్రీ పోలూరి హనుమజ్జానకీ రామ శర్మ శత జయంతి సందర్భంగా నెల్లూరులోని రేబాల లక్ష్మీనరసారెడ్డి మందిరంలో తెలంగాణ సారస్వత పరిషత్, హైదరాబాద్ - పద్య కళాపరిషత్, నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శత జయంతి వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుతో కలిసి ఘన నివాళులర్పించారు.



# 'డొక్కా సీతమ్మ' నిత్య అన్నదానానికి విశేష స్పందన

## 30వ రోజు అన్నదానంలో అతిథులుగా కూటమి నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్రం ఒంగోలులో చేపట్టిన డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. 30వ రోజు అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రపంచ మహాసభ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ అయినటువంటి సోమిశెట్టి సుబ్బారావు గుప్తా, టిడిపి నాయకులు అలాగే టిడిపి మహిళా నాయకురాలు అయినటువంటి చెరుకూరి ఆదిలక్ష్మి, బిజెపి జిల్లా నాయకులు శివాజీ యాదవ్, ఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. పేదలకి అన్నదానం చేసి వారి స్వహస్తాలతో అందరిని భోజన ఏర్పాట్లు గురించి అందరిని అడిగి తెలుసుకుని వారు సంతోషంగా వారు ఈ నిర్వహణ అభినందనీ యం అన్నారు. సోమిశెట్టి సుబ్బారావు గుప్తా మాట్లాడుతూ డొక్కా సీతమ్మ అన్నదానం 30 రోజుల నుంచి చేస్తున్నటువంటి జడ బాల నాగేంద్ర అన్నకి వారి మిత్ర బృందానికి ధన్యవాదాలు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుండి పవన్ కళ్యాణ్ ఆశయస్ఫూర్తితో నడిపిస్తున్నటువంటి ఈ బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దనేకుల శివాజీ యాదవ్, తదితరులు ఉన్నారు.

# నిరంతరం 'అన్న' క్యాంటీన్లు కొనసాగిస్తాం



**మొదటి పేజీ తరువాయి**

తింటున్నాడన్నారు. భారతదేశంలో మరెక్కడా ఇలాంటి అన్న క్యాంటీన్లు లేవన్నారు. రోజుకి రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్నారన్నారు. భారతదేశంలోనే మంచి పేరు ఉన్న పథకం ఏదైనా ఉందంటే అది అన్నా క్యాంటీన్లేనని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో వాగ్దానం చేశారని...ఆ వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నా రన్నారు. వంద రోజుల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని, అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. స్వచ్ఛంధ సంస్థ అయిన అక్షయపాత్ర వాళ్లకి ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు రూ.90లు ఖర్చు చేస్తున్నా మని...కానీ తమ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం రూ.15లకే మూడు పూటలా అందిస్తున్నా మన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి కూడా కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. కొందరు దాతలు ముందుకు రావడం అభినందనీయమని, అద్దంకి నేత కోనేటి అనీల్ లక్ష రూపాయలు, వెంకటాపురం గ్రామానికి చెందిన దాట్ల సోదరులు లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగిందన్నారు. పేదలకు రూ.5 లకే భోజనం అందించే నిమిత్తం పారిశ్రామికవేత్తలు, సాధారణ ప్రజలు, వృద్ధులు సైతం తరలి వచ్చి విరాళాలిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.వారందరికీ అభినందనలు తెలిపారు.

# వైకాపాకు లాభసాటి వ్యవస్థగా విద్యుత్తు సంస్థ నిర్వాకం


వైకాపా ప్రభుత్వానికి లాభసాటి వ్యవస్థగా విద్యుత్తు సంస్థ పని చేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.శుక్రవారం అద్దంకి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. గడిచిన ఐదేళ్ల పాటు విద్యుత్తు సంస్థ ద్వారా ఒక్క మంచి పని చేయలేదన్నారు. తొమ్మిది సార్లు విద్యుత్తు చార్జీలు పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా అనేక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సోలార్, గాలిమరల ద్వారా విద్యుత్తును తయారు చేసే విధానం ప్రవేశ పెట్టబోతున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని సోలార్ విధానంలో విద్యుత్తు సదుపాయం కల్పించబోతున్నట్లు చెప్పారు. దీనికోసం ఎన్టీపీసీసంస్థలో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. 300 కేవీ విదుత్తు వినియోగించుకునే ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి సోలార్ విద్యుదుత్పత్తి సాధనాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు బిల్లులు చెల్లించలేక కరెంటు కట్ అనే అంశం పునరావృతం కాకుండా ఉండేందుకు ఈవిధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వ ఆధీనంలో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కూడా ఔత్సాహికులైన వారి ఇళ్లపై ఏర్పాటుకు శ్రీకారం పలకబోతున్నామన్నారు. వ్యవసాయాని, గృహావసరాలకు ఆర్డీఎస్ పథకం ద్వారా నాణ్యమైన విద్యుత్తును వ్యవసాయానికి పగటి వేళల్లో తొమ్మిది గంటలు, గృహాలకు 24 గంటలు సరఫరా చేయనున్నట్లు చెప్పారు. దీనికిగాను కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్రప్రభుత్వం 40 శాతం వాటాగా చెల్లిస్తుందన్నారు. రూ.12 వేల కోట్లతో ప్రతిపాదనలు పంపించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు.

# బాపట్లలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో పునరుద్ధరించిన అన్న క్యాంటీన్‌ను బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలతో కలిసి అల్పాహారాన్ని వడ్డించిన జిల్లా కలెక్టర్, బాపట్ల ఎంపీ, బాపట్ల ఎమ్మెల్యే అనంతరం పేదలతో కలిసి అన్న క్యాంటీన్లో అల్పాహారం స్వీకరించారు. అనంతరం పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు గుడివాడలో అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించారు.నాణ్యమైన రుచికరమైన శుభ్రమైన ఆహారాన్ని కేవలం ఐదు రూపాయలకే అందిస్తున్నారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న అన్న ఎన్టీఆర్ సంకల్పం తో చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు.గత తేదేపా ప్రభుత్వ హయాంలో 153 అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా 4 కోట్ల 53 లక్షల మంది ఆకలి తీర్చాయి.గత ఐదేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం







దుర్మార్గంగా బాపట్ల అన్న క్యాంటీన్ కు తాళాలు వేశారు. అన్న కాంటీన్లను మూసివేసి అసాంఘిక కార్యకలాపా లకు అడ్డగా మార్చారు. అన్నదానం చేయడా నికి హైకో ర్టుకు వెళ్లి ఆదేశాలు తెచ్చుకోవలసిన పరిస్థితి కల్పిం చారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు 100 అన్న క్యాంటీన్లను ప్రారం భించారు. వివిధ పనుల మీద బాపట్ల కు వచ్చే ప్రజల ఆకలిని ఈ అన్నా క్యాంటీన్ తీరుస్తుంది.బయట వంద రూపాయలకు దొరికే భోజనం కేవలం ఐదు రూపాయ లకే అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు.అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి డిన్నర్ సహా ఐదు రూపాయలకే అందిస్తూ లక్షలాది మంది కడుపులు నింపే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేప ట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబా బు, పురపాలక సంఘ కమిషనర్ వి నిర్మల్ కుమార్, బాపట్ల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనా రా యణ, పట్టణ అధ్య క్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, తెదేపా సీనియర్ నాయకుడు, న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమ లీలా కృష్ణ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలు

రేపల్లే, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ శుక్రవాం సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి లచ్చన్న అని, రాజకీయాలకు అతీతంగా పేదల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. దేశంలో వల్లభ భాయ్‌పటేల్‌కు, ఏపీలో లచ్చన్నకు సర్దార్ బిరుదు ఉందని, వారిద్దరు తమ బిరుదును సార్థకం చేసుకుని దేశంలో, రాష్ట్రంలో సేవల ందించారన్నారు. రైతుల



కోసం శ్రీకాకుళం నుంచి మద్రా సు వరకు పాదయాత్ర చేసినట్లు తెలిపారు. నేటితరం యువత ఆయనను మార్గదర్శకంగా తీసుకుని సమస్యలపై పోరాడాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

రేపల్లే, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో సి.పి.ఎస్ ను వారంలో రద్దు చేస్తానని చెప్పి హామీ నిలబెట్టుకోవాలి అని అడిగి ఉద్యమంకు పిలుపునిచ్చిన సమయంలో ప్రజా స్వామ్య హక్కులను కాలరాస్తూ సి.పి.ఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జి ల్లా అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను రేపల్లెలో పార్టీ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో రద్దు చేస్తామని ప్రకటించడం జరిగిందని త్వరలోనే అక్రమ



ంగా పెట్టిన కేసులు అన్నిటిని కూడా రద్దు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కె.పున్నారావు, గోకర్ణ ప్రసాద్, టి. శ్రీనివాసరావు సి.హెచ్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగాళ పరమేశ్వరి దేవికి దామచర్ల సత్య ప్రత్యేక పూజలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక సోమయ్య నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ అంగాళ పరమేశ్వరి దేవికి తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం శ్రావణ శుక్రవారం సందర్భంగా అంగళ పరమేశ్వరి దేవి శుక్రవారం వరలక్ష్మి అవతారంలో కనిపించగా దామచర్ల సత్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంగాళ పరమేశ్వరి దేవి అమ్మవారిని ప్రార్థించి, అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఈ సందర్భంగా అంగాళ పరమేశ్వరి దేవి అమ్మవారి ప్రధాన అర్చకులు గౌతం దామచర్ల సత్యను సాదరంగా దేవాలయంలోకి ఆహ్వానించి దామచర్ల సత్యను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: మంగళగిరి డిజిపి కార్యాలయంలో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరి నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## 18న హనుమాన్ ధ్వజయంత్ర దీక్షలు

మద్దిరాలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిరాలపాడులో కాషాయ వస్త్రధారులతో మహిళలు పెద్ద ఎత్తున ప్రసన్న ఆంజనేయస్వామి ధ్వజయంత్ర శిఖర జంట నాగులు సరస్వతి ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు ఈ నెల 18న జరుగునున్నాయి. అందులో భాగంగా శుక్రవారం నాడు తొలిత గోపూజ ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతము అనంతరం మహిళలు కాషాయవస్త్రాదారులతో ప్రతి ఇంట హనుమాన్ జండాలతో అలంకరణ పూర్తి చేసి దీక్షలు ప్రారం భించారు. దీక్షలు అనంతరం ప్రతి ష్ఠ మహో త్సవానికి సిద్ధంగా ఉంచిన విగ్రహాలతో దేవస్థాన ంలో పాలాభిషేకం జల దీక్షలు ప్రారంబి ంచారు. దీక్షలను తిలకించేందుకు భక్తులు భారీ గా మద్దిరాలపాడు గ్రామ చేరుకుని దేవస్థానం వద్ద భజనలు ఫోర్ ఎక్కించారు. అచ్చితానంద శర్మ రవికుమార్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహిం చారు.





**వరలక్ష్మి వత్ర దీక్షలు.**

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి శిఖర జంట నాగులు శిఖర సరస్వతి ధ్వజయంత్ర ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా శుక్రవారం జరుగుతున్న దీక్షలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అచ్యుతానంద శర్మ రవికుమార్ శర్మలు వేదమంత్రాలతో వరలక్ష్మి అమ్మవారి వ్రతాలను అటాహస్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడే బిఇసిలో 11వ గ్రాడ్యుయేషన్ డే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 2024 సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు పట్టా ప్రధానం 11వ గ్రాడ్యుయేషన్ డే నేడు అనగా శనివారం ఉదయం నిర్వహించను న్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ నజీర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే గంగాధర్ రావు, విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సీఈఓ డాక్టర్ టెంటు అనిల్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. కళాశాల యాజమాన్యం అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు డప్పలపూడి రామ్మోహన్ రావు, గెల్లి దిలీప్ కుమార్, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ తాళ్లూరి రామకృష్ణారావు సమక్షంలో జరుగునని తెలియజేశారు ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ నజీర్.




## 12వ రోజుకు చేరిన శ్రావణ మాస పూజలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శ్రావణ మాస పర్వదిన సందర్భంగా 12వ రోజైన శుక్రవారం పారాయణ కార్యక్రమం బొలిశెట్టి సునీల్ కుమార్-ధర్మపత్ని శ్రీలక్ష్మి దంపతుల గృహములో పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగాయని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు చాలా విశేషమైనదని,పౌర్ణమి ముందు వచ్చు శుక్రవారం వరలక్ష్మి వ్రతము చేస్తారన్నారు. అష్టలక్ష్మిలుగా అమ్మని ఏ వరం కోరుకుంటే ఆ వరం ఇచ్చే తల్లిఅని,కనుకనే ఆమెను వరలక్ష్మి అన్నారన్నారు.పూర్వము విదర్భరాజ్యమున కుండిన నగరమను ఒక పురము గలదు,అది బహుసుందరమైనది. అందు చారుమతి అను ఒక సాధ్వి ఉందన్నారు. ఆమె సద్గుణములకు మెచ్చి ఆదిలక్ష్మి ఒక నాడు స్వప్నమున ప్రత్యక్షమై ఆమెతో చారుమతి నీ సద్గుణములకు మెచ్చితిని. నీకు వరములు ఇవ్వవలనని నాకు కోరిక కలిగింది. కనుక నీవు వరలక్ష్మి వ్రతం చేయుము, నీవు కోరిన కోర్కెలు తీరుతాయని అమ్మ అదృశ్యమైంది. భక్తిశ్రద్ధలతో ఎవరైతే ఈ వ్రతాన్ని ఆచరిస్తారో వారికి లక్ష్మి అమ్మవారి యొక్క అనుగ్రహం తప్పకుండా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప రాణి,బూర్లే లలిత, మాటూరు గృహలక్ష్మి, కాళంగి హేమలత,బూర్లె ధనలక్ష్మి, మద్దుల నళిని,తూనుగుంట్ల కన్యాకుమారి,యెండూరి సూర్య ప్రభ,తూనుగుంట్ల సుజాత, తూనుగుంట్ల లక్ష్మిపార్వతి,మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.






## అన్న క్యాంటీన్‌కు సరస్వతి విద్యాసంస్థల చైర్మన్

# రమణారెడ్డి లక్ష విరాళం

ఒంగోలు, తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో నాలుగు ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ప్రారంభించారు. ఒంగోలు కర్నూల్ రోడ్‌లోని అన్న క్యాంటీన్ ప్రారంభ సందర్భంగా సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఎవి రమణారెడ్డి లక్ష రూపాయలు విరాళాన్ని మంత్రి స్వామి, ఎమ్మెల్యే జనార్ధన్‌కి అందజేశారు. సీఎం చంద్రబాబు పిలుపుమేరకు అన్న క్యాంటీన్ నిర్వహణ కోసం విరాళం ఇచ్చిన ఏవి రమణారెడ్డిని మంత్రి బాల వీరాంజనేయ స్వామితో పాటు ఎమ్మెల్యేలు అభినందించారు.



# ఎమ్మెల్యే ముత్తుములను సన్మానించిన విద్యా కమిటీ చైర్మన్లు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని రాచర్ల మండలం, అనుమలపల్లె గ్రామ ఎంపియుపి స్కూల్ చైర్మన్, ఎంపిపిఎస్ స్కూల్ చైర్మన్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్లుగా ఎన్నికైన గోనా కాశయ్య, పసుపులేటి వెంకటరమణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# బాబా ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ సాయిబాబా దేవస్థానం నందు వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారికి గణపతి పూజ, సామూహిక కుంకుమ పూజలు, పంచామృత అభిషేకములు, శ్రీలక్ష్మి సహస్రనామార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు పూజలో పాల్గొన్న మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు, రవిక, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, ఏసి చెంచులు, వి.సి.రామశాస్త్రి, మండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో పునఃప్రారంభమైన అన్నక్యాంటీన్

## క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల పునః ప్రారంభంలో భాగంగా కందుకూరులో అన్న క్యాంటీన్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభమైంది. ముందుగా క్యాంటీన్ సమీపంలోని రావిచెట్టుకు పూజలు చేయడం, ఎన్టీఆర్ చి త్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం, నూతన శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాల అనంతరం క్యాంటీన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయనతోపాటు మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు కలిసి పేదలకు స్వయంగా పదార్థాలు వడ్డించడమే కాక తాము కూడా రుచి చూశారు. ప్రారంభోత్సవం రోజున మూడుపూటలకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కేవలం 5 రూపాయలతో మూడుపూటలా పేదవాడి కడుపు నింపాలన్న చంద్రబాబు ఆలోచన చాలా గొప్పదన్నారు. గత ప్రభుత్వంలో జగన్ దుర్మార్గంతో క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్ట కొట్టారని విమర్శించారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లో క్యాంటీన్లను ప్రారంభిస్తామని ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు హామీ ఇచ్చారని, దాని నిలబెట్టుకుంటూ ఇంకా ముందుగానే క్యాంటీన్లను మొదలు పెట్టారని ఎమ్మెల్యే అన్నారు. ఎన్టీఆర్ పేరు మీద క్యాంటీన్లు ఏర్పాటు చేయటం ఆయనను ఘనంగా స్మరించుకోవడమేనని చెప్పారు. ప్రజలు, వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ చెత్తవేయొద్దని, స్వచ్ఛ కందుకూరు కోసం సహకరించాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. పట్టణంలో 100 శాతం వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గుణ్ణంకట్ట, పోస్టాఫీస్ ప్రాంతాలలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు కోరగా, అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.


**అన్నక్యాంటీన్ కు దాతల విరాళాలు....**

ఎమ్మెల్యే పిలుపుతో మొదటిరోజే పలువురు దాతలు అన్నక్యాంటీన్ల నిర్వహణకు విరాళాల రూపంలో 2,29,635 రూపాయలు అందించారు. కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు, సూర్యబార్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు 55,555 రూపాయలు, వరసిద్ధి వినాయక ఫైర్ వర్క్స్ యజమాని తానికొండ ప్రవీణ్ 50 వేలు, సత్యసాయి జువెలరీస్ యజమాని కాకుమాని ప్రవీణ్ 25 వేలు, లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామ టిడిపి నాయకుడు రాజవరపు మాలకొండయ్య 25,116 రూపాయలు, కందుకూరుకు చెందిన కొత్త వెంకటేశ్వర్లు 10,116 రూపాయలు, లైఫ్ స్టైల్ అధినేత కొత్తూరు వెంకట సుధాకర్ 10,116 రూపాయలు, గుర్రం వెంకటేశ్వర్లు 10 వేలు, సుదర్శి శ్యాంప్రసాద్ 10 వేలు, షేక్ నజీర్ బాషా 10 వేలు, మోదడుగు లక్ష్మణ కుమార్ 5,116 రూపాయలు, చాకిచెర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున 5,500 రూపాయలు, ముచ్చు రామకోటయ్య 5,116 రూపాయలు, చల్లా చెంచురామయ్య తరపున ఆయన కుమార్తె మీనాక్షి 5 వేలు రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఇంకా కంసాని మయూరి, అనంత రాగయ్య, తుమ్మల వేణుమాధవలు వెయ్యి రూపాయలు చొప్పున విరాళంగా అందజేశారు. వీరందరినీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

**ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి**

కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు మాదాల లక్ష్మీనరసింహం వేముల గోపాలరావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, నియోజవర్గ బిజెపి ఇంచార్జ్ ఘట్టమనేని హరిబాబు, జనసేన నాయకులు మదన్, టిడిపి నాయకులు ఉన్నం వీరాస్వామి, కండ్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, ముచ్చు శ్రీను, వడ్డేళ్ల రవిచంద్ర, షేక్ రఫీ, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, వార్డు అధ్యక్షుడు వడ్డమూడి చెంచు నారాయణ, షేక్ సలాం, నవిడిబోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, ముచ్చు వేణు, కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య, అన్ని వార్డుల అధ్యక్షులు వివిధ కమిటీల్లో సభ్యులు పాల్గొన్నారు.

# వరలక్ష్మి వ్రత మహోత్సవం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో వరలక్ష్మీ వ్రత మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి ఆలయ పూజారి బాలరాజు, కామేశ్వర శర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పసుపు, కుంకుమ అర్చనతో పట్టు చీరలు వెండి కిరీటంతో పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. చైర్మన్ కే.గురు బ్రహ్మ, ఈఓ పి.కార్తిక్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# త్వరలో మారనున్న నగర పంచాయతీ రూపురేఖలు



పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సహకారంతో త్వరలో నగర పంచాయతీ రూపురేఖలు మారనున్నాయని కమీషనర్ కె చంద్రశేఖరరెడ్డి అన్నారు.ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో ఇప్పటికే రూ. 28 లక్షల నిధులతో పట్టణంలోని ప్రధాన కాల్వల్లో పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.అలాగే పట్టణంలో నూతన సిమెంట్‌రోడ్లకు రూ.20 కోట్లు,సైడు కాల్వల నిర్మాణాలకు రూ.20 కోట్లతో అంచనాలు తయారు చేయడం జరిగిందన్నారు.అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికి కుళాయిల ఏర్పాటు చేసేందుకు పట్టణంలో సర్వే జరుగుతుందన్నారు.ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి మంచినీరు అందించడం జరుగుతుందన్నారు.అలాగే స్థానిక కాటూరివారిపాలెం వద్ద నుండి మార్కాపురం అడ్డరోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా సైడు కాల్వలు ఏర్పాటు చేయించేందుకు కందుల నారాయణరెడ్డి గట్టి కృషి చేస్తున్నారని కమీషనర్ చంద్రశేఖరరెడ్డి చెప్పారు.



# ది షిఫా స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని గీతా మందిరం రోడ్డులో "ది షిఫా స్పెషాలిటీ" హాస్పిటల్ ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ డాక్టర్ రంగారావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదలను దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే చికిత్సను అందించాలని, అద్దంకి చుట్టుపక్కల ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని నిర్వాహకురాలు జైనభ కు సూచించారు.



## 21న గెస్ట్ అధ్యాపకుల పోస్టులకు ఇంటర్వ్యూలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఒంగోలులో యూజీ సబ్జెక్టులకు సంబంధించిన కామర్స్ సబ్జెక్టులకు గెస్ట్ అధ్యాపకులకు పోస్టులకు ఆహ్వానం. సబ్జెక్టులు సంబంధించిన వారు ఆగస్టు 21న ఇంటర్వ్యూలు హాజరు కావలెనని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి అని ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని పోస్ట్ గ్రాడ్యుయేట్ సబ్జెక్టుల కనీసం 55శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. నెట్/స్లెట్, పిహెచ్‌డి ఉన్నవారికి ప్రాధాన్యత. అధ్యాపకులు నేరుగా ఇంటర్వ్యూకి తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌తో ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే డెమో, ఇంటర్వ్యూకి హాజరుకావాలని ఆమె కోరారు.



## మూతి జబ్బుల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏపీ గొర్రెలు మేకల సంఘం జిల్లా కమిటీ సమావేశం స్థానిక మార్కాపురంలోని రెడ్డి మహిళా జూనియర్ కాలేజీ ఆవరణలో బొమ్మన బోయిన శివయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వర్షాలు సీజన్ ప్రారంభమైనందున గొర్రెలకు మూతి జబ్బులు వచ్చి మృత్యువాత పడుతున్నాయని అన్నారు. ఉదాహరణకు యిడుపూరు నక్క గాలయ్య అనే రైతు మూడు గొర్రెలు ఈ మధ్యకాలంలో చనిపోవడం జరిగిందని చెప్పారు. దీని నివారణ కోసం పశు వైద్యశాలల్లో ప్రాథమిక మందులు కూడా అందుబాటులో ఉండడం లేదని అన్నారు. ప్రైవేట్ మెడికల్ షాప్‌ల్లో లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేయాల్సిన దు స్థితి వస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీని నివారణ కోసం నిధులు కేటాయించి పశువైద్యశాలలో మందులు సరఫరా చేసి జీవాలను కాపాడాలని డిమాండ్ చేశారు. గొర్రెలకు షెడ్లు పథకంలో యూనిట్ల సంఖ్యను పెంచాలని ,90 శాతం సబ్సిడీతో షెడ్లు ఇవ్వాలని జిల్లా కమిటీ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య, జిల్లాకమిటీ సభ్యులు కొండరాజు జయరాం, నక్క గంగరాజు, బొడ్డు రామరాజు, కండే బాలకృష్ణ, కే.పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.




## నేరాలు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నేరాలు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు సంతనూతలపాడు పోలీస్ సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం సంతనూతలపాడు పోలీస్ స్టేషన్‌కు సీఐ శ్రీకాంత్ బాబు విచ్చేసి అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

## విద్యుత్ ఘాతానికి మృతి చెందిన గేదెలకు పోస్టుమార్టం



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని గార్లదిన్నె చెరువు సమీపంలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన శానికొమ్మ వెలుగొండ రెడ్డి చెందిన 5 గేదెలకు శుక్రవారం పశు వైద్య సహాయకులు పోస్టుమార్టం నిర్వహించారు. ఎస్ ఐ కే మాధవరావు ఆధ్వర్యంలో గేదెల కళేభరాలకు పశు వైద్య సహాయకులు కోటేశ్వరరావు, సిబ్బంది వెంకటేశ్వర్లు చే పీఎం నిర్వహించారు. బాధితుడు చనిపోయిన గేదెలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అభ్యర్థించారు.

# మేడపి యూనియన్ బ్యాంకులో చోరీ విఫలయత్నం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని మేడపి యూనియన్ బ్యాంక్ పాత ఆంధ్ర బ్యాంక్‌లో ఈ నెల ఒకటో తేదీన చోరీకి యత్నించి విఫలమైన కేసులో ఇద్దరుముద్దాయిలను పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు సూచనలతో అరెస్ట్ చేసినట్లు ఎస్సై సాంబశివయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బ్యాంకులో చోరీకి యత్నించి విఫలమైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 1వ తేదీన బ్యాంకులో చోరీకి యత్నించిన వైనాన్ని ఆ బ్యాంకు మేనేజర్ జె.శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై త్రిపురాంతకం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై సాంబశివయ్య పోలీస్ సిబ్బందితో బ్యాంకులో చోరీకి పాల్పడేందుకు షట్టర్లు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు ఈ విషయాన్ని సీసీ కెమెరాలు ద్వారా ముద్దాయిలను గుర్తించి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న సముద్రం మెట్ట వద్ద ముద్దాయిలను గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ చోరీకి ప్రయత్నించిన వారు ఉపయోగించిన వస్తువులను పరికరాలు ఒక ఆటోను సీజ్ చేశారు ఈ నేరానికి పాల్పడిన వారు త్రిపురాంతకం మండలం అన్నసముద్రం గ్రామానికి చెందిన కంచర్ల రమణయ్య భార్య లేట్ వెంకటరమణ వయస్సు44 కమ్మ కులానికి చెందిన మహిళ ఈమెతోపాటు జంగిటి ప్రసాద్ కుమారుడు జంగిటి సునీల్ వయస్సు 22 కులము యాదవ గుంటూరు పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఉంటూ నేరాలకు పాల్పడు తున్నారని ఇతని స్వగ్రామం ప్రకాశం జిల్లా కంభం మండలము, వీరి ఇరువురు కలిసి ఈ చోరీకి ప్రయత్నించినట్లుసీఐ సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. దురలవాట్లకు బానిసై నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా శిక్షించడం జరుగుతుంది సిఐ హెచ్చరించారు. ఈ ఇద్దరు ముద్దాయిలను పట్టుకునేందుకు నేటి సాంకేతిక పరిజ్ఞానంతో సీసీ కెమెరాలు ద్వారా ముద్దాయిలు ఫోన్లో మాట్లాడిన తీరును సాంకేతిక ద్వారా తెలుసుకొని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ అరెస్టుకు ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో ఆయన సూచనల మేరకు ఎస్ఐ సాంబశివయ్య, స్థానిక పోలీస్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో రమణమ్మను, సునీల్‌ను అరెస్టు చేసినట్లు ఈ సమావేశంలో తెలిపారు.

## బట్టల దుకాణంలో చోరీ

### - ముద్దాయిలను అరెస్ట్ చేసిన పోలీసులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని మేడపి గ్రామంలో గల ఆదిత్య టైలర్స్, బట్టల దుకాణంలో కొందరు మహిళలు ఈనెల 14వ తేదీన బట్టలు కొనే నెపంతో షాపులో ప్రవేశించి, షాపు యజమానికి తెలియకుండా సుమారు 18 వేల రూపాయల విలువచేసే షర్ట్స్, డ్రస్సులు దొంగిలించుకుపోయినట్లు షాపు యజమాని డి.సుబ్బారావు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు ఎస్సై సాంబశివయ్య కేసు నమోదు చేశారు. 16 తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో పై తెలిపిన ముద్దాయిలను త్రిపురాంతకంలో అరెస్టు చేసి వారు దొంగిలించబడిన బట్టలు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకునీ వారు దొంగతనానికి ఉపయోగించిన ఆటోను ఆటోను సీజ్ చేసి నట్లు సీఐ సుబ్బారావు తెలిపారు అరెస్ట్ చేసిన ముద్దాయిలను శుక్రవారం న్యాయస్థానంలో రిమాండ్ నిమిత్తం హాజరు పరచబడుననీ సీఐ సుబ్బారావు తెలిపారు. ముద్దాయిల వివరాలు కాంద్రకొండ గంగమ్మ(68), అంజమ్మ(53), నాగేంద్రమ్మ(40), కట్టా బంగారయ్య(43), గోపీచంద్(25) వీరంతా ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం కోనయ్యపాలెం గ్రామానికి చెందిన ముద్దాయిలు వీరందరినీ అరెస్టు చేసి కోర్టులో జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపడం అయిందని సిఐ తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎస్సై సాంబశివయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలంలోని కోవిలంపాడు, పెదగోగులపల్లె విద్యుత్ ఉపకేంద్రాలలో మరమ్మతులు కారణంగా ఆయా గ్రామాల పరిధిలో శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం కలుగునని, వినియోగదారులు సహకరించి గమనించగలరని మండల విద్యుత్ అధికారి కె.మోహనరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా సీతారామచంద్ర విగ్రహ ప్రతిష్ట



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్లలో సీతారామచంద్ర ప్రతిష్ట విగ్రహ సందర్భంగా శుక్రవారం ఉత్సవ విగ్రహాలు ప్రతిష్ట శిలలు గ్రామంలో అన్ని వీధుల్లో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు గ్రామ ఉత్సవ కార్యక్రమంలో జైశ్రీరామ్ అంటూ మార్మోగుతూ భక్తులు వేలాదిమంది ఊరేగిం కార్యక్రమాన్ని తిలకించారు వెలిగండ్ల పురవీధుల్లో ఎంతో అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఊరేగింపు కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి వారు ఇచ్చే టెంకాయ పసుపు కుంకుమ వారు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం విగ్రహాలకు ఆవుపాలతో ప్రతి ఒక్కరూ పాలాభిషేకం చేశారు. సాయంత్రం ఏడు గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోటిపల్లి గ్రామానికి చెందిన పొదిలి, మాచర్ల కోలాట బృందం వారు వేసిన కోలాటం భక్తులకు ఎంతో ఆకర్షించింది.



## పెద్ద చెరువు నుండి నీరు విడుదల చేసిన టిడిపి నాయకులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పెద్ద చెరువు తూముల ద్వారా ఒంగోలు-కర్నూల్ రహదారిలోని మాగానికి నీటిని శుక్రవారం మాజీ జడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, సంతనూతలపాడు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు టిడిపి నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావులు హ్యాండిల్ ద్వారా నీటిని విడుదల చేశారు. సంతనూతలపాడు పెద్ద చెరువులో తూముల ద్వారా నీటిని విడుదల చేయడం వల్ల 300 ఎకరాలు మాగాణి సాగులోకి రానున్నట్టు మాజీ జెడ్పిటిసి తన్నీరు. శ్రీనివాసరావు సొసైటీ మాజీ అధ్యక్షులు సాదినేని శ్రీరామ్ మూర్తిలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులు దీన్ని సద్విని యోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రావులపల్లి వెంకట సురేష్ బాబు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి టిడిపి నాయకులు నల్లగట్ల శ్రీను, ఎస్కే మగ్బుల్, పావులూరి నారాయణస్వామి చౌదరి, చెరుకూరి వెంకటసుబ్బయ్య, సంతనూతలపాడు గ్రామపంచాయతీ బాబురావు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీడీవోగా నరసింహులు బాధ్యతలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ ఎన్నికల కారణంగా అధికారులకు బదిలీలు జరిగాయి అందులో భాగంగా తర్లుపాడు మండలం ఎంపీడీవోగా పనిచేసిన నర్సింహులను పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలానికి బదిలీ కావడం జరిగింది. ఎన్నికల అనంతరం గతంలో పనిచేసిన చోటికి వచ్చి విధుల్లోమండల ఎంపీడీవోగా నరసింహులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బదిలీ అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ చంద్రశేఖర్ ఇంచార్జ్ ఎంపిడిఓగా విధులు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బి.చంద్రశేఖర రావు, ఈవోఆర్‌డి బాలకృష్ణ, పంచాయతీ సెక్రటరీలు స్వాగతం పలికారు.



## పాడి రైతులకు బోనస్ పంపిణీ

తాళ్లూరు,మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండవారి పాలెం గ్రామంలో కృష్ణ మిల్క్ యూనియన్, విజయ డైరీ వారు గడిచిన నాలుగు నెలల్లో ఏప్రిల్ 2024 నుంచి జూలై 2024 వరకు నూటికి ఏడు శాతం చొప్పున రెండులక్షల ముప్పయి ఆరువేల నాలుగువందల నలపై మూడు రూపాయిలు పాడి రైతులకు పంపిణీ చేశారు. కృష్ణ మిల్క్ యూనియన్ వారు సుమారుగా ఒక కోటి రూపాయలు పైన బోనస్‌ని ప్రకాశం జిల్లా పాడి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్, ప్రకాశం జిల్లా మేనేజర్ హెచ్చు దిలీప్ కుమార్, సూపర్వైజర్ జి.సుబ్బారెడ్డి, బెల్లంకొండవారి పాలెం సంఘం అధ్యక్షులు పి.రమణా రెడ్డీ, పాడి రైతులు పాల్గొన్నారు.



## మదీనా కేఫ్ ప్రారంభోత్సవంలో ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మధీనా కేఫ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇమ్మడి కాశీనాథ్‌తో పాటు హాజరైనారు.




## అటల్ బీహారీ వాజ్ పేయికి షబానా ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి పుణ్యతిధిన వారికి నివాళులు అర్పించే కార్యక్రమం బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షురాలు షేక్ షబానా నిర్వర్తించారు. షబానా మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి భారత రాజకీయాలలో ప్రముఖ నాయకులలో ఒకరు. దేశం మనస్సాక్షిపై శాశ్వతమైన ముద్ర వేసి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూ అత్యంత క్లిష్ట పరిస్థితులను అధిగమించి ఆయన దేశానికి సహాయం చేశారన్నారు.

## 965 పొగాకు బేళ్లు కొనుగోలు

కొండేపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండేపి పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 965 పొగాకు బేళ్ళని కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాదికారి జి.సునీల్ కుమార్ తెలియజేశారు. బోర్డు పరిదిలో ఎన్ఎన్ కంద్రిక జగ్గరాజుపాలెం, పెట్లూరు, వర్ధినేనిపాలెం గ్రామాలకు చెందిన రైతులు వేలం కేంద్రానికి 1081 బేళ్ళని అమ్మకానికి తీసుకొనిరాగ అందులో 965 బేళ్ళని వివిధ కంపెనీలు కొనుగోలు చేయుగా 116 వేళ్ళు వివిధ కారణాల వలన తిరస్కరించడం జరిగిందన్నారు. కిలో పొగాకు ధర గరిష్టంగా రూ.358లు రేటు పలకగా కనిష్టంగా రూ.204లు ధర పలికింది. సరాసరి ధర రూ.303.97 పైసలు పలికిందన్నారు.

# ఘనంగా సర్దార్ గౌతులచ్చన్న జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు గౌడ సంఘ అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సాయి తేజ నేత్ర వైద్యశాల లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్ మాట్లాడుతూ లచ్చన్న శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో ఒక సామాన్య కల్లుగీత కుటుంబంలో జన్మించి మన దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధి, సర్దార్ వల్లభాయ్ పటేల్, నెహ్రూ లాంటి దేశ నాయకులతో కలిసి కోసం ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసి ఎన్నో పర్యాయాలు జైలు జీవితం అనుభవించి ఉక్కు మనిషిగా పేరుపొందారని గుర్తు చేశారు. భారతదేశంలో సర్దార్ అనె బిరుదు ఇద్దరికీ మాత్రమే వుండగా వారిలో ఒకరు సర్దార్ వల్లభాయ్ పటేల్ కాగా రెండవ వారు సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సలహాదారులు బత్తిని శ్రీనివాసరావు గౌడ్, గౌరవ అధ్యక్షులు జూపల్లి హనుమయ్య గౌడ్, గౌరవ సలహాదారులు కొమర వెంకటేశ్వర్లు గౌడ్, మార్కాపురం గౌడ సంఘ ఉపాధ్యక్షులు గజ్జ రంగారావు గౌడ్, సహాయ కార్యదర్శి గూండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, కొమరా రూపేష్ గౌడు, బత్తిని సాయి చైతన్య గౌడ్, దొంత రాఘవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పట్ల అలసత్వం వహిస్తే చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో పారిశుధ్యం పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. కనిగిరి పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద పెద్ద ఎత్తున చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం అక్కడికి వెళ్లిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పారిసిద్ద సిబ్బంది చేత చెత్త, వ్యర్థాలను శుభ్రంగా చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, సంబంధిత సచివాలయాల శానిటరీ సెక్రటరీలు బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రజల నుండి పారిశుధ్యం పట్ల ఫిర్యాదులు అందకుండా చూసుకోవలసిన బాధ్యత శానిటరీ సెక్రటరీలపై ఉందన్నారు. విధుల పట్ల అలసత్వం వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, బేరి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# క్విస్‌లో ముగిసిన ఇండస్ట్రియల్ విజిట్, శిక్షణ తరగతులు




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వెంగముక్కపాలెం నందు క్విస్ ఫార్మసీ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ యూనిట్ వారి ఆధ్వర్యంలో బెంగళూరుకి చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ, రెసిఫార్మా, కేంవెల్ బయో లాజికల్ యూనిట్ నందు రెండు రోజుల ఇండస్ట్రియల్ విజిట్, శిక్షణ తరగతులను విజయవంతంగా ముగించారని కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఎన్. సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.గాయత్రి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.కిషోర్ బాబు తెలియజేశారు. ఈ ఫార్మా జనరల్ మేనేజర్ ఎన్.ఎస్.దత్తా పర్యవేక్షణలో వివిధ రకాల ఔషదాల తయారీ, వాటి నాణ్యత తనిఖీ, యంత్రాలు పనితీరు, ప్రక్రియలను బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం విద్యార్థులకు క్షుణంగా శిక్షణ నిర్వహించారు. క్విస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కిషోర్ బాబు 'ఈ రెండు రోజుల ఇండస్ట్రియల్ విజిట్, శిక్షణ తరగతుల నందు, ఔషదాల తయారీ, నాణ్యత తనిఖీ, పరిశోధనల పరిపూర్ణ అవగాహన, నైపుణ్యతలు పొందడం వలన, ప్రతి బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం విద్యార్థులకు ప్రఖ్యాత ఫార్మా కంపనీల నందు గొప్ప వేతనాలు గల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందగలరని తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ విజిట్, శిక్షణకు బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం విద్యార్థులు ఫార్మసీ అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ యూనిట్ కోర్డినేటర్, బీ.శశిధర్ పర్యవేక్షించారు.

# నామ్ రహదారిపై బోల్తాపడిన తెలంగాణ ఆర్టీసీ బస్సు

### తొమ్మిది మంది ప్రయాణీకులకు స్వల్ప గాయాలు

అద్దంకి, మేజర్ న్యూస్: తిరుపతి నుంచి హైదరాబాద్ (బీహెచ్ఎస్ఈఎల్) వెళుతున్న తెలంగాణ ఆర్టీసీ (లహరి) బస్సు నామ్ రహదారిపై బోల్తాపడింది. ఈసంఘటన శుక్రవారం వేకువజామున 2.30 గంటలకు ధేనువకొండ పునరావాస కాలనీ వద్ద చోటు చేసుకుంది. ఆ సమయంలో బస్సులో 26 మంది ప్రయాణీకులు, ఇద్దరు డ్రైవర్ లు ఉన్నారు. ఇందులో తొమ్మిది మంది ప్రయాణీకులకు స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్, కిమ్స్ ఆసుపత్రులకు తరలించారు. మరికొంత మంది అద్దంకి ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకుని వెళ్లారు. మిగిలిన ప్రయాణీకులను ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో సర్దుబాటు చేసి గమ్యస్థానాలకు పంపించారు. అద్దంకి ఆర్టీసీ డిపో మేనేజరు బి.రామ్మోహనరావు అందించిన సమాచారం మేరకు తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే లహరి స్లీపర్ బస్సు ధేనువకొండ పునరావాసకాలనీ వద్దకు రాగానే నామ్ రహదారిపై చేపట్టిన మరమ్మతుల కారణంగా ఒకే రూటులోరెండు వరసలుగా వాహనాలు ప్రయాణించాల్సి వచ్చింది. వేకువజామున 2.30 గంటలకు సమయంలో తిరుపతి నుంచి వేగంగా ప్రయాణిస్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు చోదకుడు మరమ్మతులు జరిగే ప్రదేశం వద్ద వేగాన్ని నియంత్రించలేక పోయాడు. ఫలితంగా డివైడర్ పైకి బస్సు దూసుకెళ్లి బోల్తా కొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్పగాయాలయ్యాయి. మిగిలిన ప్రయాణీకులను ఆర్టీసీ బస్సుల్లో హైదరాబాద్ తరలించారు. శుక్రవారం ఉదయం బోల్తాపడిన ఆర్టీసీ బస్సును పైకి లేపారు. బస్సులో ప్రయాణీకులతో పాటు చోదకులు పి.అశోక్, పి. వెంకటయ్య ఉన్నారు.



### వ్యవసాయ, ఉద్యాన పంటలు

## ఈ-పంట నమోదు చేయాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: గతంలో వేసిన ఉద్యాన పంటలైన బత్తాయి, నిమ్మ, బొప్పాయి, జామ, సరుగుడు, జామాయిల్ మొదలగు పంటలన్నీ వార్షిక పంటలు అన్నీ ఈ-పంటలో నమూదు చేయాలని మండల వ్యవసాయ్యధికారి బి.ప్రసాదరావు, ఉద్యానవన శాఖ అధికారి ఎమ్.రవి వెంకన్న బాబు తెలిపారు. మాధవరం క్షేత్ర పర్యటనలో భాగంగా ఉద్యాన పంటలు వేసిన రైతులతో చర్చించి, వారి వివరాలను సేకరించి ఈ-పంట నమోదు చేయాలన్నారు. నీటి వనరుల దృష్ట్యా పండ్లతోటలు సాగును పెంచడం లక్ష్యంగా, పెట్టుకోవాలి అలాగే పరికరాలు వివిధ రాయితీలతో అందుబాటులో ఉన్నాయని ఉద్యాన అధికారి తెలిపారు. ఈ కార్యాలయ సిబ్బంది, సుధీర్, రైతులు పాల్గొన్నారు.



## రతన్ బాబుకు ఉత్తమ ఇసి అవార్డు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రతన్ బాబుకు విశిష్టసేవలు అందించినందుకు ఉత్తమ ఇసి అవార్డు అందుకున్నారు. గురువారం ఒంగోలులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో జిల్లాకు చెందిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల సమక్షంలో మెమోంటో ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఇసి అవార్డు అందుకున్న రతన్ బాబును పలువురు అభినందించారు.

# నూతన ఎస్సై వెంకటేశ్వర్లుకు సన్మానం




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మీసాల వెంకటేశ్వర్లను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఐక్యవేదిక సభ్యులు శుక్రవారం వేటపాలెం స్టేషన్లో ఆయన చాంబర్లో కలసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ బీసీ అండ్ మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ ఎస్ఐ వెంకటేశ్వర్లు గతంలో కొరిశపాడు, అద్దంకి, చీరాల వన్ టౌన్ స్టేషన్లో పనిచేసి ప్రజల నుండి మంచి మన్నలను పొందారని, గతంలో మాదిరిగానే వేటపాలెంలో కూడా మంచిగా విధులు నిర్వహించి,పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆశించారు. నిబద్ధతతో ఉండే అధికారులకు ప్రజలు సహకరిస్తూ, వారిని మంచి పనులకు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, విస్తర్ల వెంకట సుబ్బారావు, కొణిదెల విజయ్ కుమార్, జగన్నాథం యోహాన్ తదితరులు ఉన్నారు.

# మంత్రి అనగానికి వినతులు వెల్లువ





రేపల్లే మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు పార్టీ కార్యాలయంలో వివిధ సమస్యలపై బాధితులు వినతిపత్రాలను అందజేశారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితుల వద్ద నుంచి పూర్తి సమాచారం తెలుసుకుని ఓపికతో వారికి సమాధానం చెప్పి తమ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు ఆనందంతో మునిగిపోయారు.

ఎంతో పరిపాలన వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఓపికతో వారి సమస్యలను వింటూ పరిష్కార దిశగా అడుగులు వేయడంతో బాధితులు ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జలజీవన్ మిషన్ పథకం పనుల్లో పురోగతి పెంచాలి

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో జలజీవన మిషన్ పథకం ద్వారా చేపట్టి పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌హాల్లో జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనుల పురో గతిపై మండలాల వారీగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షిస్తూ, జిల్లాలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టి, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాల న్నారు. జిల్లాలో రూ.654.67కోట్లతో 2424 పనులు ప్రతిపాదించగా, 1721పనులు మంజూరు కావడం జరిగిందని, ఇప్పటి వరకు 1304 పనులు పూర్తి అయ్యాయని, మరో 185 పనులు పురోగతిలో ఉన్నాయని, 232 పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురోగతిలో వున్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రోజు వారీ లక్ష్యాలను నిర్ధేశించుకొని పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడకుండా ప్రతి హబిటేషన్ వారీగా మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవస రం ఉందని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా క్రమం తప్పకుండా వాటర్ టెస్టింగ్ చేసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత ఎంపిడిఓలను సమన్వయం చేసుకుంటూ చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా మొదలు కాని పనులు మొదలు పెట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్ధన్ ఆలి, ఈఈలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక కృషి

## కరపత్రాలను ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ వ్యాధికి గురికాకుండా సమూలంగా నిర్మూలించుటే ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివిసాగర్, నాగుల పలపాడు మండలం హెల్ప్ టిఐ సిబ్బంది ఓఆర్ డబ్ల్యు దుర్గ, పిఈలు రూతు,సల్మా,ప్రమీలలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే రోజుల్లో హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఒక్కరు కూడా నమోదు కాకుండా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మంత్రికి వివరించారు. జరిగినది మీరు చేసే మంచి కార్యక్రమాలకు నా నుండి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయని సిబ్బందికి మంత్రి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి రూపొందించిన హెచ్‌ఐవి ఎయిడ్స్ సోకకుండా అవగాహన కలిగించే గోడపత్రికను మంత్రి ఆవిష్కరించారు.

# మంత్రి సత్యకుమార్‌ను కలిసిన నూకసాని



ఒంగోలు, మేజర్‌న్యూస్: శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం వెలగపూడిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్‌ని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తోడ్పాటును ఇవ్వవలసినదిగా నూకసాని బాలాజీ విజ్ఞప్తి చేయడం చేశారు.

# నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం నెల్లూరు జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడుకున్నారు.

# ప్రకాశం తొలికలెక్టర్ కత్తి చంద్రయ్య జీవితం ఆదర్శనీయం







## ఒంగోలులో ఘనంగా శతజయంతి వేడుకలు

### ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, మాజీ ఐఏఎస్‌లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తొలి కలెక్టర్ కత్తి చంద్రయ్య జీవితం ఆదర్శనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో కత్తి చంద్రయ్య శత జయంతి వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే.రత్నప్రభ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ కర్ణాటక, కే.ప్రదీప్ చంద్ర ఐఏఎస్ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ తెలంగాణ, డాక్టర్ కె. ప్రపుల్లచంద్ర, ఏ. విద్యాసాగర్ ఐఏఎస్ రిటైర్డ్, కే. ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ ఐఏఎస్‌లతో బాపట్ల ఎంపీ టి కృష్ణ ప్రసాద్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎమ్మెల్యే బిఎం విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి, మేయర్ గంగాడ సుజాత, కత్తి చంద్రయ్య కుటుంబ సభ్యులు వారి స్నేహితులు వారి అభిమానులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా తొలి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టే సమయంలో వారి అనుభవాలను అతిథులు నెమరవేసుకున్నారు. కీర్తి శేషులు కత్తి చంద్రయ్య 6.7.1924న ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని పోతవరం గ్రామంలో జన్మించిన ఆయన చిన్న తనం నుండే విద్యపై మక్కువతో పై చదువులు చదివి ఉన్న స్థాయికి వెళ్లారన్నారు. ప్రకాశం జిల్లా తొలికలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్నో పనులు చేపట్టారన్నారు. జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన జీవిత విశేషాలను తెలియజేశారు. ఆయన శత జయంతి ఉత్సవాలను ఒంగోలులో వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ హర్షిణిలో ఘనంగా ముగిసిన క్రీడా సంబరాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీహర్షిణి జూనియర్ కళాశాలలో గత నాలుగు రోజులుగా క్రీడా సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆగస్టు 15 గురువారం నాడు కళాశాలలో విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్.విజయకుమార్ పాల్గొని విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్ పోటీలు నిర్వహించారు, విద్యార్థినులకు టగ్ ఆఫ్ వార్, కోకో, టేన్ని కాయిట్, మ్యూజికల్ చైర్స్, చెస్, స్కిప్పింగ్‌లలో పోటీలో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దామచర్ల మాట్లాడుతూ జిల్లా విద్యారంగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించి మన జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో ప్రతి సంవత్సరం నిలబెడుతూ ర్యాంకులు సాధిస్తున్న శ్రీహర్షిణి విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా ఉన్నతంగా రాణించాలని చెప్పారు. ఈ సందర్భంగా క్రికెట్ ఫైనల్‌లో 32 బంతులలో 107 పరుగులు చేసిన విద్యార్థికి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతిగా శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, ప్రత్యేకంగా 10116 ఎంపీ మాగుంట చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు భవిష్యత్తుకు అవసరమైన స్కిల్స్ కూడా పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ నారాయణ, రమేష్, ఎంఎస్ఆర్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులతో మాట పాటలతో ప్రత్యేక దేశభక్తి గీతాలతో అలరించారు.

## పేస్‌లో పూర్వ విద్యార్థినిచే నెట్వర్కింగ్‌పై అతిథి ఉపన్యాసం



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఐటీ చదువుతున్న విద్యార్థులకు నెట్వర్కింగ్‌పై అతిథి ఉపన్యాసం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డెలాయిట్ కంపెనీకి చెందిన అనలిస్ట్ ట్రైనీ, పేస్ కాలేజీ పూర్వ విద్యార్థిని ఎస్‌డి చాందిని హాజరయ్యారు. ఆమె తన ప్రసంగంలో మాట్లాడుతూ నెట్వర్కింగ్ ప్రాముఖ్యత గురించి ప్రస్తుతకాలంలో నెట్వర్కింగ్ పై ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి సవివరంగా చెప్పడం జరింగింది.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండ్ డా.ఎం.శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూప్రస్తుతం నెట్వర్కింగ్‌కి ఉన్న ప్రాముఖ్యత, సంబంధిత కోర్సులకు ఉన్న విశిష్ట ప్రాధాన్యత, ఈ రంగంలో ఉన్న ఉద్యోగులకు గల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించడం జరింగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, సిఎస్ఐటి హెఓడి ఎన్.శ్రీనివాసరావు,కోఆర్డినేటర్ బి.రాజేశ్వరి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలు పరిశీలించిన హైవే అధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో మైదుకూరు సింగరాయకొండ 167బి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువ పనులను శుక్రవారం జాతీయ రహదారి విభాగం డిఇ అనిల్ కుమారరెడ్డి, స్థానిక నాయకులు షేక్ బుజ్జి(సర్పంచ్)తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పంటభూముల్లో వర్షపునీరు చెరువులోకి వెళ్ళే విధంగా జాతీయ రహదారి నుండి డ్రైనేజీ నిర్మించాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరగా పరిశీలిస్తామని గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.

## రెవెన్యూ వ్యవస్థలో మార్పు తీసుకురావాలి



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రెవెన్యూ భూహక్కు చట్టం సులభతరంగా ఉన్నా రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకులు రెవెన్యూ చట్టాన్ని నాశనం చేశారని అందుకు రెవెన్యూ చట్టంలో మార్పు తీసుకురావాలని హైకోర్టు న్యాయవాది,పీపుల్ రైట్స్ అధ్యక్షుడు పెనుబాకుల చెంచరామయ్య అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ చట్టాన్ని ప్రక్షాళన చేసి రైతులకు మ్యుటేషన్ పాసుపుస్తకాలు జారీ ఆన్లైన్ చేసేటప్పుడు భూమి ముందున్న పరిస్థితిని రికార్డులను పరిశీలించి చేయాలని కొందరు రెవెన్యూ అధికారులు ప్రలోభాలకు లొంగి రికార్డులను తారుమారు చేస్తున్నారని అటువంటి అధికారులపై చర్యలు తీసుకుని భాదితులకు నష్టపరిహారం ఇప్పించాలని అదేవిధంగా అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ సిబ్బందిపై కేసులు నమోదు చేయాలని తెలిపి రెవెన్యూ వ్యవస్థను పూర్తిప్రక్షాళన చేసినపుడు మాత్రమే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పీపుల్ రైట్స్ ప్రతినిధులు సంగిశెట్టి కిషోర్, కేశవులు, పలువురు సభ్యులు ఉన్నారు.

# ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు: సీఐ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పాలేరు నుంచి ఇసుక అక్రమంగా విచ్చలవిడిగా పగలు రాత్రి తేడా లేకుండా తరలిస్తున్నారని ఈ విషయం తెలుసుకున్న నూతనంగా వచ్చిన సింగరాయకొండ సిఐ హజరతయ్యా సమాచారం అందింది. అసలు ఏం జరుగుతుంది జరుగుమల్లి మండలంలో ఇసుక అక్రమంగా తరలించుటకు గల కారకులు ఎవరు అంటూ చక చకగా సాయంత్రం జరుగు మళ్ళీ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇసుక కాసుల ద్వారా పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. సింగరాయకొండ సర్కిల్ పరిధిలో జరుగుమల్లి మండలం ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్టు ఎటువంటి అనుమతులు లేకుండా జోరుగా విచ్చలవిడిగా పోతున్నట్టు సమాచారం రావడంతో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అందుకు ఇసుక కాసుల దారులను పిలిపించి మాట్లాడుతూ ఈరోజు నుంచి ఈ మండలంలో ఎటువంటి అనుమతి ఇసుకకు లేదు అనుమతి ఉంటే పూర్తి కాగితాలతో తమకు అందజేసి అప్పుడు ఇసుక తీసుకుని వెళ్లాలి. తప్ప ఎవరైనా కానీ ఎంతటి వాడైనా కానీ అక్రమంగా ఇసుక తరలిస్తే వదిలే పరిస్థితి లేదని సింగరాయకొండ సిఐ హెచ్చరించారు. జరుగుమల్లి పోలీస్ స్టేషన్ మీదగా ఇసుక తరలించిన వేరే మార్గం నుంచి తరలించిన పోలీసులు నిఘా తప్పని సరిగా ఉంటుందని పట్టుబడిన ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి కోర్టుకు హాజరు పలుస్తామని ఎస్సై కోర్టుకు హాజరు పరుస్తామని సీఐ తెలిపారు. సింగరాయకొండ సర్కిల్ పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లు రోడ్డు ఎక్కిన వదిలే పరిస్థితి ఉండదని పోలీసులు సిబ్బంది టీంగా ఏర్పాటు చేస్తామని పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు వదిలే పరిస్థితి ఉండదని గట్టిగా హెచ్చరించారు. ఇసుక కాసుదారులు చెప్పినట్టుగా విని ఇసుక జోలికి పోనీకుండా మంచి మార్గం నడిస్తే మంచిదని అంతే తప్ప అక్రమంగా ఇసుక జోలికి వెళితే జైలు శిక్ష తప్పదు అంటూ ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది చిన్న చక్రవర్తి హెడ్ కానిస్టేబుల్ చిరంజీవి పాల్గొన్నారు. పట్టుబడిన ఇసుకను పోలీస్ సిబ్బంది వదిలితే చర్యలు కఠినంగా ఉంటాయి. సిఐ పోలీస్ సిబ్బందికి మందలింపు పాలేరు నుంచి శుక్రవారం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్టుగా సమాచారం అందించే వెంటనే సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించి వారిపై కేసులు నమోదు చేయాలని తప్ప ఎటువంటి ఆకతాయిలకు పాల్పడకుండా పారపాటుగా పట్టుబడిన వదిలేస్తున్నట్టుగా తెలిసినట్టుగా తెలిస్తే పోలీస్ సిబ్బందిపై చర్యలు తప్పమంటూ పోలీస్ సిబ్బందికి సింగరాయకొండ సీఐ హాజరయ్య మందలించినట్లు తెలిసింది.

# ఫ్రీ హోల్డ్ భూములపై సమగ్ర విచారణ



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలో ఫ్రీ హోల్డ్ అర్హత సాధించిన భూములపై సమగ్ర విచారణ జరుపుతున్నామని జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం కనిగిరి మండలంలోని నందన మారెళ్ళ, మాచవరం వద్ద అసైన్మెంట్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు.కనిగిరిలో భూముల సవరణ చట్టాన్ని చూపుతూ ఫ్రీ హోల్డ్‌కు అర్హత లేని భూములకు కూడా జాబితాలో చోటు కల్పించడంపై విచారణ చేస్తున్నామన్నారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో కనిగిరి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు తీసుకొని దస్త్రాలు పరిశీలన చేపట్టనున్నారని తెలిపారు. కనిగిరి మండలంలోని 40 రెవెన్యూ గ్రామాలను 13 బృందాలుగా ఏర్పాటు చేసి మండలంలోని ఫ్రీ హోల్‌కు సంబంధించిన భూముల దస్త్రాలను పరిశీలించనున్నారని తెలిపారు. క్కొక్క బృందంలో డిప్యూటీ తాహసిల్దార్, ఆర్ఐ, విఆర్ఓ, సర్వేయర్‌తో క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి 22 ఏ, బి, సి, డి, అసైన్డ్ ల్యాండ్ ఫ్రీ హోల్డ్ భూములు చుక్కల భూములను పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదిక ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, జిల్లా రిజిస్టర్ టి.ఉపేంద్రరావు, కనిగిరి డివిజన్ పరిధిలోని 13 మండలాల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నాయకులను పరామర్శించిన శివా రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన వైసిపి నేతలు నిన్నటి రోజు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. గిద్దలూరు రైల్వే స్టేషన్ ఎదురుగా భౌతిక దాడిలో గాయ పడిన నాయకులు పీరయ్యా గౌడ్, బందనబోయిన రాజ శేఖర్, షేక్ మస్తాన్ వలిలను కలసి పరామర్శించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ భరోసాగా ఉంటుంది అని, ఇటు వంటి దాడులను పార్టీ సహించదు అని వారి కి భరోసా యివ్వడం జరిగింది. పార్టీ నాయకులను కలసి పార్టీ చేరికలను ఆహ్వానిస్తున్నామని నాయకులకు సూచిం చడం జరిగింది. ఇందులో జిల్లా ప్రధాన కార్య దర్శి నరాల శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాం జనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, రాష్ట్ర కిసాన్ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ కార్య వర్గ సభ్యులు మట్టే మల్ల పుల్లయ్య, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్లా ఒబిసీ కార్యవర్గ సభ్యులు వీర చక్రం, రాచర్ల మండలం అధ్యక్షులు మెనగా రాజ గోపాల్ రెడ్డి, నాగేంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు ఏంవి రమణ పాలుగుళ్ల అన సూయమ్మ, సీనియర్ నాయ కులు కె.చంద్ర మోహన్, అంజి నాయక్, నాగేంద్ర నాయక్, బీజేపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## శ్రావణ శుక్రవారం పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా త్రిపురాంతక క్షేత్రంలోని శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు విశేష పూజలను నిర్వహించారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో శ్రావణమాసం శుక్రవారం విశేషమైన రోజు, అమ్మవారిని దర్శించేందుకు సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు అమ్మవారి ఆలయానికి తరలివచ్చారు. ముందుగా భక్తజనులు అమ్మవారికి ప్రీతికరమైన పండ్లు, పలహారాలు, ధూప, దీప, నైవేద్యాలను సమర్పించి, అమ్మవారి శ్రీ చక్రపీఠం వద్ద ప్రత్యేక కుంకుమ పూజలను చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించవచ్చును భక్తులను ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయ అర్చక స్వాములు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్రవారం అమ్మవార్లకు విశేషమైన రోజు ఈ రోజు మహిళలు వరలక్ష్మి వ్రతాలు చేసిన నోములు నోచుకున్న వారికి అమ్మవారికి ప్రీతికరమైన పండ్లు పలహారాలు ధూప దీప నైవేద్యాలను పసుపు కుంకుమ చీర సారె గాజులు పూలు సమర్పించిన, వారికి వారి కుటుంబాల మాంగల్య దాంపత్యాన్ని చిరకాలం సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలను పాడిపంటలను, సమృద్ధిగా చేకూరుతాయని అన్నారు. ఈ వరలక్ష్మి వ్రతం రోజున ఈ ఆలయానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని వెళ్లడం చెప్పుకోలేదని విశేషం.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అన్ని దేవాలయాల్లో శుక్రవారం గ్రామానికి, గ్రామ ప్రజలకు, కుటుంబ సభ్యులకు శుభం కలగాలని ఆకాంక్షతో వరలక్ష్మి వ్రత పూజలను వైభవోపేతంగా నిర్వహించారు. ఆ చల్లని తల్లి దయ అందరిపై ఉండాలని పూజలు నిర్వహించారు. మద్దిపాడు మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వెంకట రమణ దీక్షితులు వారి ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో కూడా వరలక్ష్మి వ్రతం అత్యంత వైభవంగా జరిగింది. మల్లవరం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నారాయణ వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ ఇఓ దామా నాగే శ్వర రావు పర్యవేక్షణలో వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు.

## నేడు గిద్దలూరులో ప్రవేట్ వైద్యశాలలు బంద్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరులో ప్రైవేట్ వైద్యశాలలు 24 గంటలు బంద్ పాటించనున్నాయి. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు బంద్ ప్రకటించినట్లుగా ప్రవేట్ వైద్యశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. కోల్‌కత్తాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలి పై జరిగిన అత్యాచారం మరియు హత్యకు నిరసనగా భారతీయ వైద్య సంఘం ఐ.ఎం.ఏ ఒకరోజు బందుకు పిలుపునిచ్చింది. ప్రైవేట్ వైద్యశాలలు 24 గంటల పాటు వైద్య సేవలు బహిష్కరించి వైద్యురాలి అత్యాచారం హత్యకు సంతాపం తెలియజేయాలని ప్రైవేట్ వైద్యశాలల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఎమర్జెన్సీ సేవలు మాత్రం కొనసాగుతాయని ప్రైవేటు వైద్యశాలల యాజమాన్యాలు తెలిపాయి.

## శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రావణమాసం రెండవ శుక్ర వారం వరల క్ష్మీవ్రతం సంద ర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌ ళీశ్వర స్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఉదయం దేవ స్థానం అర్చ కులు శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యం లో స్వామి, అమ్మ వార్లకు పం చామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేశారు. శ్రావణమాసం వరల క్ష్మీవ్రతం సంద ర్భంగా అమ్మవారిని వెండి తొడుగులతో ప్రత్యేక అలం కరణ చేసి కుంకుమార్చన ఇతర పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పట్టణం సహా పరిసర గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించు కుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకొన్న సాంబయ్య



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉత్తమ సేవా అవార్డు పెదగొ ల్లపాలెం మాజీ సర్పంచ్ ,సమాజ సేవకులు బొమ్మన బోయిన సాంబయ్యకు వరించింది.నెహ్రూ యువ కేంద్రము తరపున బాపట్ల జిల్లా నుంచి బొమ్మనబోయిన సాంబయ్యకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సవా అవార్డు మినిస్టర్ గొట్టిపాటి రవి కుమార్, కలెక్టర్ వెంకట మురళి , బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ , బాపట్ల ఎంఎల్‌ఏ నరేంద్ర వర్మ , చీరాల ఎంఎల్‌ఏ కొండయ్యల ఆధ్వర్యంలో అవార్డు అందుకున్నారు, యూత్ యాక్టివిటీస్,టాయిలరింగ్, స్పోర్ట్స్, మెడికల్ క్యాంపులు నిర్వహిచటం వలన వచ్చినదని సాంబయ్య తెలిపారు. సాంబయ్యకు అభినందనలు తెలిపిన వారిలో డాక్టర్ బాలకృష్ణ మూర్తి ,తిమ్మరాజు వెంకట సుబ్బారావు ,పమి డి భాస్కరరావు, పెదగొల్లపాలెం గ్రామ సర్పంచ్ ఎల్లావుల నాని బ్రాంచ్ మేనేజర్ గోపాల్ రావు, వర బాబు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో సమస్యలు ఎల్లువ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను శుక్రవారం కలిసి సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన నిజాంపట్నం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు ఈ సందర్భంగా హాస్పటల్లో మౌలిక వసతులు లేవని ప్రతినిత్యం హాస్పటల్ కి వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వారికి త్రాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, అలాగే ఇటీవల కాలంలో విద్యుత్ కి అంతరాయం ఏర్పడుతుంది ఆపరే షన్ చేయాలంటే ఇబ్బందిగా ఉంటుందని దాని కొరకు ఒక జనరేటర్ ని ఏర్పాటు చేయవలసిందిగా మరియు పేషెంట్లకు వైద్యశాలలో రూములు సరిపోవటం లేదు అదనపు గదులు నిర్మించాలని. డాక్టర్లకు, సిబ్బందికి మరుగుదొడ్లు లేవని ఏర్పాటు చేయవలసినిగా మంత్రి అనగానికి అర్జీ ఇచ్చినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి అనగాని త్వరలో సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి అనగానిని కలిసిన వారిలో డాక్టర్లు చిన గురువులు, రత్నకుమారి, మరియు నగరం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు ఉన్నారు.

# లక్ష్మీ మరణానికి డెంగ్యూ కారణం కాదు

### జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కె ప్రేమ్ చంద్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ముత్తాయి పాలెం గ్రామం లో ఇటీవల మరణించిన అంగన్వాడి కార్యకర్త లక్ష్మి మరణానికి డెంగ్యూ జ్వరం కారణం కాదని గుంటూరు కార్పొరేట్ హాస్పటల్ నందు చికిత్స సమయంలో చేసిన వైద్య పరీక్షలు రిపోర్ట్ ఆధారంగా నిర్ధారించామన్నారు జిల్లా మలేరియా అధి కారి డాక్టర్ కె ప్రేమ్ చంద్. అయినప్పటికీ పాత రిపోర్ట్ లు కూడా చూసి నిర్ణయించుకున్నామన్నారు. బాపట్ల జిల్లాలో డెంగ్యూ జ్వరాలు అధికంగా ఉండటంతో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని గ్రామాల్లో జ్వర పీడిత లక్షణాలు పోయేంత వరకు ఇక్కడే ఉండి వైద్య సేవలు అందిస్తామని గ్రామ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. బాపట్ల జిల్లాలో 53 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 12 అర్బన్ హెల్త్ సెంటర్లు, పరిధిలో మలేరి యా నివారణ కేంద్రాలు నిర్వహించటం జరుగుతు ందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా దోమల నివారణకు మెడికల్ క్యాంపులు ,ఆయా పంచాయతీలలో అవ గాహన శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఇప్పటికీ 80 డెంగ్యూ కేసులను గుర్తించడం జరిగిం దని అన్నారు. జిల్లా వ్యాప్తంగా బాపట్ల మం డలం ముత్తాయిపాలెం, కర్లపాలెం, అద్దంకి నియోజ కవర్గ బల్లికురవ మండలం కుక్కుటపల్లి గ్రామ ప్రాంతా లలో ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదయ్యాయి డెంగ్యూ నివారణకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నా మని అన్నారు. బాపట్ల మండలం ముత్తయపాలెం గ్రామంలో మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి రిపోర్టులలో డెంగ్యూ లక్షణాలు లేవని, పూర్తిగా పాత రిపోర్టులను పరిశీలించవలసిన అవసరం ఉందని ప్రేమ్ చంద్ అన్నారు. శుక్రవారం ముత్తయ్య పాలెం లోని మలేరియా చికిత్స శిబిరాన్ని ఆయన సందర్శించి జ్వరాల వివరాలను అడిగి తెలుసుకు న్నారు. బాపట్ల మలేరియా అధికారి జాగుంట రాంబా బు, విశ్వబ్రా హ్మణుల కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఎం గోపి, గ్రామ సెక్రెటరీ కే ఝాన్సీ , ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలో తదితరులు పాల్గొన్నారు.

## 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులచే హెచ్ఎంకు సన్మానం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవిని ఘనంగా సన్మానించి సత్కరించారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2000 బ్యాచ్ విద్యార్థులు తరుపున వైద్య వృత్తి చేస్తున్న పట్టపు చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 5000, 3000, 2000 చొప్పున నగదు బహుమతి ప్రదానం చేస్తామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులును మా బ్యాచ్ తరపున సన్మానిస్తున్నా మన్నారు. ప్రధానంగా సాఫ్ట్వేరుగా పనిచేస్తున్న ఎం.విజయ్ కుమార్, ఎంఎం నరసింహారావు, కుంతూరి రాము, ప్రోత్సాలంతో ఇలాంటి కార్యక్రమాలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కీర్తిశేషు లు కుంతూరి కోటయ్య కుమారుడు రాము పాఠశాల అభివృద్ధికి రూ.20వేలు సొంత ఖర్చులతో నాపరాళ్ళు వేయిం చి నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మా బ్యాచ్ తరపున ఎలాంటి కార్యక్రమాలు కావా లన్నా మేము సొంత నిధులతో చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఇంజనీర్ డి.నాగార్జున, కె.రత్నం, ఎస్కె ఖాదర్ బాషా, బి.బ్రహ్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంకు ఉత్తమ అవార్డు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకునిగా పనిచేస్తున్న కె.పద్మ నాభం రెవెన్యూశాఖలో సేవలు అందిం చినం దుకు జిల్లామంత్రి డి.బి.వి.స్వామి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశం సాపత్రం అందుకున్నారు. గురువారం ఒంగోలులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల సమ క్షం లో అవార్డు అందుకున్న పద్మనాభంను పలువురు అభినందించారు.

## త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: నేటి బాలలు రేపటి పౌరులని దేశ స్వాతంత్ర్యం కోసం అశువులు బాసిన త్యాగ ధనుల ఆశయా లను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని ప్రధానో పాధ్యాయురాలు ఎం.శ్రీదేవి అన్నారు. కొత్తపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో 78 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరిం చుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 47 ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్లు జాతీయ జెండాను ఎగర వేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు బొమ్మిశెట్టి నటరాజ్, గ్రామ సర్పంచ్ శ్రావణి ఎంపీటీసీ వెంకట్రావు, పిన్ని వెంకటేశ్వర్లు, అమర్నాథ్, పాఠశాల సెక్రటరీ హరిబాబు, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి




కొల్లూరు, మేజర్‌న్యూస్: నిర్మాణం దశలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని కొల్లూరు మండల స్పెషల్ ఆఫీసర్, డి ఆర్ డి ఏ పి డి వై. పిచ్చిరెడ్డి అన్నారు. శు క్రవారం స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో ఐ. సత్యనారా య ణ రావు అధ్యక్షతన సమావేశం జరిగి ంది. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల ను వంద రోజుల్లో పూర్తి చెయ్యాలి.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 117వ జయంతి ఉత్సవాలు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక సూర్య ఎంటర్ప్రైజెస్ నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం గిద్దలూరు ఆధ్వర్య ంలో సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి ఉత్సవాలు గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్ వారి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గిద్దలూరులోని గౌడ బంధువులందరూ కలిసికట్టుగా పట్టణ ంలోని ప్రధాన కూడలిలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం నందు గౌడ సత్ర నిర్మాణానికి తీసుకోవలసిన చర్యల గురి ంచి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్, గౌరవా ధ్యక్షులు గజ్జ పుల్లయ్య గౌడ్, అసోసియేటివ్ ప్రెసి డెంట్ మింగిప్రసాద్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మింగి నాగే శ్వరరావు గౌడ్, ఇల్లూరి వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి గూండ్ల బాల రంగయ్య గౌడ్, జిఐడబ్ల్యుఏ ప్రకాశం సెక్రట రీ గోరా బాలరంగయ్య గౌడ్, గౌడ ప్రముఖులు గాడ్డుల వెంకటేశ్వర్లు గౌడ్, కంచర్ల స్వామి గుండమయ్య గౌడ్, ఇల్లూరి ప్రభాకర్ గౌడ్, కంచర్ల పాండు గౌడ్, దొంత రమణ గౌడ్ పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ సభ్యులు ప్రత్యేక పూజలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమావారిపాలెం మహాలక్ష్మి అమ్మవారి చెట్టు ఆవరణలో విశ్వహిం దూ పరిషత్ పట్టణ కార్యదర్శి బండ్రెడ్డి రజని వారి సభ్యులు లలిత చాలీసా, గో మాత చాలీసా,అష్టలక్ష్మి స్తోత్రం చదవ డం జరిగింది. అనంతరం రజని మహిళ లకు పండు తాంబూలం అందించారు.

## పంట నమోదు పరిశీలన



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని నేకునాంబాద్ సచివాలయం పరిధిలో ఉన్న కొత్తపల్లి గ్రామంలో జరుగు తున్న పంట నమోదు కార్యక్రమాన్ని గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, స్థానిక ఏఓ జక్కం మెర్సీతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పని సరిగా పంట నమోదు చేయించుకోవాలని, పంట నమోదు వలన మద్దతు ధర, ఉచిత పంటల భీమా, పంట నష్టం, మొదలగు పథకాలు అందు తాయని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహ యకుడు సత్య నారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న పటాన్ నసరుల్లా

పొదిలి ,మేజర్ న్యూస్ : ఒంగోలు హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్ లో డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్య సేవ వైద్యమిత్ర పటాన్ నసరుల్లా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలు పెరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా, జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ కుమార్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ వైద్య మిత్ర అవార్డు అందుకున్న నసరుల్లాను జిల్లా ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.



## సైబర్ నేరాలు, ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - ఎస్ఐ శివ బసవరాజు

మర్రిపూడి ,మేజర్ న్యూస్ : సైబర్ నేరాలు, ర్యాగింగ్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శివ బసవరాజు అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు సైబర్ నేరాలు, ర్యాగింగ్ పై అవగాహన కలిగించారు. ర్యాగింగ్ కు పాల్పడడం చట్టరీత్యా నేరం అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అవరోధించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని వాటిపై తల్లిదండ్రులకు, గ్రామస్తులకు అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీ విజేతలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు


కంభం, మేజర్న్యూస్: గుంటూరులో హిందూ కళాశాల లలిత కళా సమితి, స్టేప్ స్వశక్తి వారి సమీధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక పోటీలలో కంభం ప్రభుత్వం డిగ్రీ కళాశాల విద్యార్థినులు విజేతలుగా నిలిచారని కంభం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో కంభం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించారు. కళాశాల చరిత్ర ఉపన్యాసకులు రంజిత్ కుమార్ నేతృత్వంలో ఈ పోటీలలో పాల్గొన్న బిఎ తృతీయ సంవత్సరం విద్యార్థులు షేక్ సమ్రిన్, డి.కాసింబి, షేక్ మల్లిక క్విజ్లో విజేతలుగా నిలిచి నిర్వాహకుల నుంచి మెడల్స్ ప్రశంసా పత్రాలు అందుకున్నారని తెలిపారు. ఒక మారుమూల కంభం ప్రాంతం నుంచి ఈ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించి కళాశాలకు పేరు తెచ్చిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు ప్రశంసించారు.

# అంకాల పరమేశ్వరి ఆలయంలో పూజా కార్యక్రమాలు





పొదిలి, మేజర్ న్యూస్: శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం స్థానిక అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమిశెట్టి శ్రీనివాసులు, రమాదేవి దంపతులు అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, తాంబూలాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు కలువ సత్యనారాయణ, సభ్యులు సామి రాజా, భక్తులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు పొందిన తహసిల్దార్ కు అభినందనలు తెలిపిన విఆర్ఓ లు, సిబ్బంది

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ :ఉత్తమ సేవలు అందించిన తహసిల్దార్ ఆవుల సురేష్ కు ఒంగోలులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జరిగిన సభలో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ప్రశాంస పత్రం, అవార్డును అందుకున్నారు. అవార్డు పొందిన తహసిల్దార్ సురేష్ ను వీఆర్వోలు, సిబ్బంది అభినందనలు తెలిపారు



## ఖాజీపాలెంలో అగ్ని ప్రమాదం - 10 ఎకరాల గడ్డివాము దగ్ధం

పిట్టలవానిపాలెంమేజర్ న్యూస్: మండల పరిధిలోని ఖాజీపాలెం గ్రామంలో చెరుకూరి నరసింహారావు కి చెందిన పది ఎకరాల గడ్డివాము దగ్ధం విషయం తెలుసుకున్న గ్రామం వీఆర్ఏ హసీనా సంఘటన స్థలానికి చేరుకుని వివరాలనుసేకరిస్తున్నారు.

## టిబి ముక్త్ గ్రామ పంచాయతీగా పి.తక్కెళ్లపాడు

సంతనూతలపాడు, మేజర్న్యూస్: 2023 సంవత్సరంనకు సంబంధించి టిబి లేని గ్రామ పంచాయతీ గా సంతనూతలపాడు మండలంలోని పి.తక్కెళ్లపాడు పంచాయతీని జిల్లా కలెక్టర్ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రకటించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో 78వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పి.తక్కెళ్లపాడు సర్పంచ్ ఆలూరి. సుశీల కు టిబి ముక్త్ గ్రామపంచాయతీ అవార్డును, మహాత్మా గాంధీజీ మెమొంటో ను ఎంపీపీ విజయ ,జడ్పీటీసీ రమనమ్మ, ఎంపీడీఓ ప్రసాద్ చేతుల మీదుగా , అందజేశారు. ఈ సందర్భంగా వేములపాడు పిహెచ్ సి డాక్టర్ ఎం. సుమన్ కుమార్,పి.తక్కెళ్లపాడు ఏన్ మ్ జి.ఝాన్సీ,పి హెచ్ న్ అరుణ కుమారి, ఎంఎల్ హెచ్పి దేవమ్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్లపాడు పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వం ర్రావు, ఎంపీడీఓ యెస్వి. ప్రసాద్, సంతనూతలపాడు సర్పంచ్ నాగమణి. టీడీపీ నాయకులు తన్నీరు. శ్రీనివాసరావు, అంకారావు, సురేష్ బాబు, ముప్పారాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిపల్లె దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట



మార్కాపురం రూరల్,మేజర్ న్యూస్: మండలంలోని అమ్మవారిపల్లె (నరసింహాపురం) గ్రామంలో శుక్రవారం ప్రారంభమైన గ్రామ దేవతలు, శ్రీ పోలేరమ్మ,పోతురాజులు, మరియు శ్రీ సీతా కోదండ రామలక్ష్మణ హనుమాన్ దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఉత్సవం తొలి రోజు పూజాధికాల్లో పాల్గొన్న ఆయన చేత యాగ్నికులు విగ్రహాలకు 'కూష్మాండ (గుమ్మడికాయ)బలి'పూజ చేయించారు.ఆయన వెంట ఉత్సవ నిర్వాహకులు,స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.





## పారిశుద్ధ్య వాహనాలు ప్రారంభం

చీరాల, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చేతుల మీదుగా పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభోత్సవం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఎం కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మున్సిపల్ కార్యాలయం ఎదుట త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు.ఎంఎం కొండయ్య చేతుల మీదుగా పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దులూరి మహేంద్ర నాథ్, సజ్జా హేమలత, మున్సిపల్ కమీషనర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పొన్నూరు ఆధ్యాత్మిక ప్రవచనం




ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రావణ మాసంలో శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆరాధన ఐశ్వర్యాన్ని, ఐదవతనాన్ని అందిస్తా యని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యా త్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రావణ మాసాన్ని పురస్కరించు కుని శ్రీశైలం దేవస్థానంలోని ధర్మనిధి వేదికపై దేవీవైభవం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. శ్రావణమాసం సోమవారాలలో శివ పూజ, మంగళవారా లలో మంగళ గౌరీపూజ సర్వోత్కృష్టమైనవని అన్నారు. ఆదిపరాశక్తి అనుగ్రహంతో సాధించలేనిది ఏమీలేదని తెలిపారు. శ్రీశైలంలోని భ్రమ రాంబికాదేవి ఆరాధన వాక్కుని, ఐశ్వర్యాన్ని, శక్తిని ఇస్తుందని అన్నారు. శ్రీశైలం శిఖర దర్శనం మోక్షదాయకమని పేర్కొన్నారు. శ్రీశైలం భ్రమరాంబి కను వరలక్ష్మీగా అలంకరించి వ్రతాన్ని నిర్వహిస్తే కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం అవుతుందన్నారు. శ్రీశైల దేవస్థానం తరపున స్వామి వారి శేష వస్త్రంతో ఉపన్యాసకుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులను సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## పర్యావరణ సమతుల్యతతోనే దేశ భవిష్యత్

### ఏకేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పర్యావరణ సమతుల్య తతోనే దేశభవిష్యత్ ముడి పడి ఉందని, అందుకోసం పర్యా వరణ పరిరక్షణలో విద్యార్థులు సైతం విరివిగా పాల్గొని దేశ భవిష్యత్ ను కాపాడాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. శుక్రవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ లోని ఆయన ఛాంబర్‌లో ప్రొఫెసర్ మూర్తి మాట్లాడారు. ఆంధ్రకేసరి యూనివర్శిటీకి ఎన్.ఎస్.ఎస్ తరుపున ప్రస్తుతం 59 యూనిట్లు మంజూరు కాగా, అందుకు సంభందించిన పత్రాలను ప్రొఫెసర్ మూర్తి ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతందేవ్ కుమార్‌కు అందజేశారు. పర్యావరణ కాలుష్యమును నివారించి సమతుల్యతను కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన డాక్టర్ హర్షకు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ఎన్.ఎస్.ఎస్. యూనిట్లను నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి బదిలీ చేస్తూ రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్.అధికారి కె.చంద్రమౌళి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

## బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేయాలి

### జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సా రియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా చేయడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి ప్రకాశం జిల్లాను బాల కార్మికుల రహితగా చేయాలన్నారు. ఎక్కడైనా బాల పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేసి వారిని పాఠశాలలో చేర్పించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. డ్రైవ్ నిర్వహించి బాల కార్మికులను విముక్తి కలిగించిన వారు అందరూ బడికి వెల్లుతున్నారా లేదా అని మళ్ళీ ఒక్కసారి సంబంధిత అధికారులు పరిశీలించాలన్నారు.

ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ గాయత్రిదేవి, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, పిల్లల సంరక్షణ అధికారి దినేష్‌కుమార్, సాఫ్ట్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్ సునీల్‌కుమార్, కార్మికశాఖ సహాయ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పథకం కింద క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉండేందుకు తగు ప్రణాళికను సిద్ధం చేసుకొని అందు కనుగుణంగా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయి వరకు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, ఎం.పి.డి.ఓలతో జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా సమావేశమై శాఖల వారిగా సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని, అందులో భాగంగా నిర్దేశించిన సిఆర్డి యాక్షన్ ప్లాన్, 100 రోజులు జిల్లా స్థాయి ప్రణాళిక, 365 రోజుల జిల్లా స్థాయి ప్రణాళిక, లేబర్ బడ్జెట్ లక్ష్య సాధన, గ్రామ స్థాయిలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కొత్త పనులను గుర్తించడం, హార్టికల్చర్ ప్లాంటేషన్ కమ్యూనిటి ప్లాంటేషన్, హౌసింగ్ 90 రోజులు, ఉపాధి హామీ పథకం కింద 3 సంవత్సరాల ప్లాంటేషన్ నిర్వహణను క్లోజ్ చేయడం, ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామకం ప్రక్రియ, క్యాటిల్ షెడ్స్, వాటర్ షెడ్స్ నిర్మాణాలు తదితర పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న ఫారం పాండ్స్, ఫీడర్ ఛానల్ పనులు, అమృత్ సరోవర్ పనులు, రోడ్డు ఫార్మేషన్, సప్లై ఛానల్ హార్టికల్చర్, ట్రెంచ్ వర్క్స్, బౌండరీస్, తదితర పనులకు సంబంధించిన అంశాలపై క్లస్టర్ల వారీగా సమీక్షించారు. క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉండేందుకు తగు ప్రణాళికను సిద్ధం చేసుకొని అందు కనుగుణంగా అందరూ సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయి వరకు పనిచేయాలని తద్వారా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయగలమని తెలిపారు. ఉపాధి హామీ పథకం నియమ నిబంధనలను తప్పక పాటిస్తూ పనులను చేపట్టాలని, లక్ష్యాల సాధనకు క్షేత్ర స్థాయిలో పర్యటించి మరింత భాధ్యతతో విధులను నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఈ నెల 23న గ్రామ సభలు పటిష్టంగా నిర్వహించేలా ఎం.పి.డి.ఓలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి అర్జున్ రావు, పశు సంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ మార్దన్ ఆలి, హౌసింగ్ పిడి పేరయ్య, ఎపిఎంఐపి పిడి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపి చంద్, జిల్లాలోని ఎం.పి.డి.ఓలు, ఎపిడిలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంచాలి

### 'కెరీర్‌చార్ట్'ను ఆవిష్కరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 10వ తరగతి, ఇంటర్మీడియట్ తరువాత ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి, చదువుకోవాల్సిన కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా సమగ్రశిక్ష, రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా రూపొందించిన కెరీర్ చార్ట్‌ను శుక్రవారం ఉదయం కలెక్టరెట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ కెరీర్ చార్ట్‌ను ప్రతి పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ప్రదర్శించడం జరుగుతుందని డిఈఓ, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, రోటరీ క్లబ్ రీజనల్ చైర్మన్ బి. లక్ష్మీనారాయణ, ప్రెసిడెంట్ యం. మురళీ కృష్ణ, సెక్రటరీ ఎన్. సురేంద్ర బాబు, ట్రెజరర్ రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుర్తింపు దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపి ప్రభుత్వ ఉద్యో గుల సంఘం గుర్తింపు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఒంగోలు లోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తింపు దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, కోశాధికారి భాను, సహాధ్యక్షులు మధు, ఒంగోలు టౌన్ అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి శ్రీనివా సులు, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ రావు, శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు.



## పెరుగుతున్న జికా వైరస్..

### డెంగ్యూ ఫీవర్.. లక్షణాలివే..

వర్షాకాలంలో వచ్చిందంటేచాలు. ఆరోగ్య సమస్యలు పెరుగు తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో దోమల వల్ల వచ్చే వ్యాధులు పెరుగుతాయి. ఈ నేపథ్యంలోనే ప్రజెంట్ చాలా రాష్ట్రాల్లో డెంగ్యూ, జికా వైరస్‌లు పెరిగాయి. పూణెలో రెండు జికా వైరస్ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే బెంగళూరు, కేరళలో కూడా ఈ సమస్య పెరుగుతూనే ఉంది. అందులో భాగంగా సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డెంగ్యూ...

వర్షాకాలంలో ఈ డెంగ్యూ ఫీవర్ ఎక్కువగా వస్తుంది. ఇప్పటికే కేరళలో ఈ జ్వరం చాలా మందిని పట్టిపీడిస్తోంది. డెంగ్యూకి కారణమయ్యే దోమలు నిల్వ నీటిలో వృద్ధి చెందుతాయి. ఈ ఫీవర్ ఈడిస్ అనే దోమల ద్వారా వస్తుంది. అయితే, జికా వైరస్‌కి కూడా ఇవే దోమలు కారణం. డెంగ్యూ ఫీవర్ ఒకరి నుంచి మరొకరికి ఈజీగా వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఓ వ్యక్తి కనీసం నాలుగు సార్లు డెంగ్యూ జ్వరం బారిన పడొచ్చు. దీనికి తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మరణానికి కూడా దారి తీయొచ్చు. లక్షణాలు తేలికపాటి జ్వరంతో మొదలవుతాయి. తర్వాత తీవ్రమవుతాయి.

డెంగ్యూ జ్వరం లక్షణాలు...

హై ఫీవర్. 104 డిగ్రీల కంటే ఎక్కువ ఫీవర్ ఉంటే కచ్చితంగా డాక్టర్‌ని కలవాలి. డెంగ్యూ ఫీవర్ ఉంటే దద్దుర్లు, దురద ఉంటుంది. కండరాలలో నొప్పి, కీళ్లలో నొప్పి, తలనొప్పి, వాంతులు, వికారం కళ్ళ నొప్పి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

దోమలు పెరగకుండా తీసుకోవాలి.

ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

నీటిని స్టోర్ చేసే కంటెయినర్స్‌ని మూసి ఉంచాలి పగలు, రాత్రుల్లు కిటికీలు క్లోజ్ చేసి ఉంచితే దోమలు రాకుండా ఉంటాయి. దోమలు కాటు వేయకుండా జాగ్రత్తగా ఉండాలి.

డెంగ్యూ ఫీవర్ లక్షణాలు ఉంటే డాక్టర్‌ని వెంటనే కలవాలి.